SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

RNI APTEL / 2018/76380

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | మంగళవారం 12 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 281 / పేజీలు : 8 / వెల : రూ.2/-

## ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పు..

# ఓ ఆశాకిరణం!



జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఉజ్వల భవిష్యత్తుకు ఈ తీర్పు ఓ ఆశాకిరణం అని కొనియాడారు.

### జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే..

### ఉజ్వల భవిష్యత్తుకు ఈ తీర్పు ఓ ఆశాకిరణం

- ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు
- "ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం
- భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపర్చింది
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం
- ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం
- బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం
- హర్షం వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం.. : అమిత్ షా
- తీర్పును మేం స్వాగతిస్తున్నాం : శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే

2లో

**ఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత,ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. "ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు రాజ్యాంగబద్ధంగా సమర్థించింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ సోదరసోదరీమణుల ఆశలు, ఐక్య



త, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపర్చింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు.. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం" అని మోదీ ఆనందం వ్యక్తం చేశారు.

సుప్రీం కోర్టు తీర్పును భాజపా స్వాగతిస్తుండగా.. పలు పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. మరి ఈ తీర్పుపై ఎవరేమన్నారంటే..

"ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే. దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడింది"

– కేంద్ర హోంమంత్రి అమిత్ షా


---

'ఇస్తాం..చేస్తాం..తెస్తాం..

## జగనన్న ఎగ్గొట్టిన హామీల లిస్ట్ ఇదీ..

### మాజీ మంత్రి గంటా ట్వీట్

- జగన్ మాట తప్పి మడమ తిప్పారు..హామీలు ఎగ్గొట్టారు
- వీటిలో సీపీఎస్ రద్దు, ప్రత్యేక హెూదా, పోలవరం పూర్తి చేయడం తదితర ముఖ్య హామీలు ఉన్నాయి
- ప్రాముఖ్యత తక్కువ ఉన్న హామీలను బయటకు తీస్తే.. ఈ జాబితాకు మరో మూడింతలు అవుతుంది
- మీ ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడంలో చతికిలపడింది
- మీరు చెప్పిన సంక్షేమం సంక్షోభంలో పడింది
- మీ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
- ఈ సారి మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు



"ఇస్తాం.. చేస్తాం.. తెస్తాం.. కడతాం.." అని చెప్పడం తప్ప సీఎం జగన్ చేసిందేమీ లేదని తెదేపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.

2

---



యువ న్యాయవాదులకు అండగా

## లా నేస్తం

వైఎస్సార్ లా నేస్తం నిధులు విడుదల చేసిన సీఎం

జూనియర్ న్యాయవాదులకు తోడుగా నిలబడే కార్యక్రమం

రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు రూ.5,000 స్టైఫండ్

వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఇప్పటివరకు 6069 మంది న్యాయవాదులకు మేలు జరిగింది

నాలుగున్నరేళ్లలో రూ.49.51 కోట్లు అందించాం...

రూ.100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశాం


పేదవాడి తరఫున న్యాయవాదులంతా ఔదార్యం చూపించాలి

కోవిడ్ సమయంలోనూ యువ లాయర్లకు ప్రభుత్వం అండగా నిలబడింది

నాలుగేళ్లుగా యువ లాయర్లకు అండగా ఉంటున్నాం : ఏపీ సీఎం

2లో

---





## మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా

- ఎమ్మెల్యే పదవికి స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసిన ఆర్కే..
- స్పీకర్ కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి లేఖ అందజేత
- ఎమ్మెల్యే పదవికి, వైకాపాకు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశా..
- రాజీనామాకు గల కారణాలను త్వరలో తెలియజేస్తా...

2

**అమరావతి:** వైకాపాకు గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తన పదవికి రాజీనామా చేశారు. వైకాపా సభ్యత్వానికీ రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పదవికి స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేసిన ఆర్కే.. స్పీకర్ కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేశారు. మంగళగిరి వైకాపా ఇన్‌ఛార్జ్‌గా గంజి చిరంజీవికి ఆ పార్టీ బాధ్యతలు



జైవీర్‌కు పదవి ఇవ్వాలని అడగలేదు

: మాజీ మంత్రి జానారెడ్డి

---


## లోకేశ్ 'యువగళం' పైలాన్..

# ఆవిష్కరణ..

హాజరైన బ్రాహ్మణి, మోక్షజ్ఞ

- పెద్ద ఎత్తున పాల్గొన్న తెదేపా నేతలు, కార్యకర్తలు
- లోకేశ్‌తో పాటు పాదయాత్రలో బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ
- అన్నివర్గాలూ పాదయాత్రకు నీరాజనం పలికాయి

'యువగళం' పాదయాత్ర 3వేల కి.మీ మైలురాయిని పూర్తిచేసుకున్న సందర్భంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పైలాన్‌ను ఆవిష్కరించారు.



**తుని:** 'యువగళం' పాదయాత్ర 3వేల కి.మీ మైలురాయిని పూర్తిచేసుకున్న సందర్భంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పైలాన్‌ను ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం రాజుల కొత్తూరు వద్ద పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లోకేశ్ సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్నల్లుడు శ్రీభరత్, బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ హాజరయ్యారు. పెద్ద ఎత్తున తెదేపా నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లోకేశ్‌తో పాటు బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన 'యువగళం' పాదయాత్రకు.. ప్రభుత్వం, వైకాపా నాయకుల నుంచి అవరోధాలు ఎదురైనా లోకేశ్ ప్రజాగళం వినిపిస్తూ ముందుకు సాగారు. పది ఉమ్మడి జిల్లాల్లో 92 నియోజకవర్గాల మీదుగా సాగిన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని మలికిపురం మండలం దిండి వద్ద

..2వ పేజీలో

---

## విశాఖ నోవాటెల్ హొటల్ వద్ద..

# నాదెండ్ల మనోహర్ అరెస్టు

### శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేదా...

- ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు మానుకోవాలి
- సుమారు 2 కి.మీ మేర అదనపు దూరం వెళ్లాల్సి వస్తుంది
- వాస్తు దోషం తొలగించుకోవడానికి రోడ్లు మూసివేయడం అన్యాయం
- పోలీసు ఉన్నతాధికారులు ఆలోచన చేయాలి
- డివైడర్ తొలిగించే వరకు జనసేన పోరాడుతుంది
- ఈ ప్రభుత్వానికి మూడు నెలలు మాత్రమే గడువు ఉంది : నాదెండ్ల

**అమరావతి:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. విశాఖలోని టైకూన్ కూడలి నుంచి వీఐపీ రోడ్డు వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయడంపై జనసేన ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు ఈరోజు ఆందోళనకు దిగారు. దీనికి మద్దతుగా నోవాటెల్ హెూటల్ వద్ద నాదెండ్ల ఆందోళనకు దిగారు. దీంతో ఆయన్ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

**విశాఖలో రోడ్డు మూసివేతపై జనసేన ఆందోళన...** అంతకు ముందు నోవాటెల్ హెూటల్ వద్ద నాదెండ్ల మీడియాతో మాట్లాడారు. శాంతియుతంగా నిర



సన తెలిపే హక్కు లేదా అని ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు మానుకోవాలని వైకాపా ప్రభుత్వానికి సూచించారు. "వీఐపీ రోడ్డు వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయడం వల్ల ప్రయాణికులు సుమారు 2 కి.మీ మేర అదనపు దూరం వెళ్లాల్సి వస్తుంది. విశాఖ ఎంపీ నిర్మిస్తున్న బిల్డింగ్ సేల్స్

..2వ పేజీలో

సీమకిరణం
మంగళవారం 12 డిసెంబర్, 2023

# లోకేశ్ 'యువగళం' పైలాన్ ఆవిష్కరణ..





**(మొదటిపేజి తరువాయి)** సెప్టెంబరు 8న యాత్ర ప్రవేశించింది. మర్నాడు చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో పాదయాత్ర 79 రోజులపాటు ఆగింది. గత నెల 26న యాత్ర పునఃప్రా రంభిం చారు. అన్నివర్గాలూ పాదయాత్రకు నీరాజనం పలికాయి.

## ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం తీర్పు..

# ఓ ఆశాకిరణం !

**(మొదటిపేజి తరువాయి)** "తీర్పును మేం స్వాగతిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌లో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి. అంతకంటే ముందు పీవోకేను భారత్‌లో విలీనం చేయాలి" - **శివసేన నేత ఉద్ధవ్ ఠాక్రే**

"సుప్రీం తీర్పును భాజపా స్వాగతిస్తోంది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రధాని మోదీ సర్కారు ఎంతగానో కృషి చేస్తోంది" - **భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా**

"ఈ తీర్పు విచారకరం. దీనిపై జమ్మూకశ్మీర్ ప్రజలు సంతోషంగా లేరు. కానీ సుప్రీం తీర్పును మనం అంగీకరించాల్సిందే" - **జమ్మూకశ్మీర్ మాజీ సీఎం గులామ్ నబీ ఆజాద్**

"తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాం. కానీ నిరుత్సాహపడట్లేదు. ఆర్టికల్ 370ని రద్దు చేయడానికి భాజపాకు కొన్ని దశాబ్దాలు పట్టింది. మేం కూడా సుదీర్ఘ పోరాటానికి సిద్ధపడుతున్నాం. దీనిపై మా పోరాటం కొనసాగుతుంది" - **నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా**

## విశాఖ నోవాటెల్ హెూటల్ వద్ద

# నాదెండ్ల మనోహర్ అరెస్టు



**(మొదటిపేజి తరువాయి)** పెంచుకోవడం కోసం ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నారు. వాస్తు దోషం తొలగించుకోవడానికి రోడ్లు మూసివేయడం అన్యాయం. పోలీసు ఉన్నతాధికారులు ఆలోచన చేయాలి. డివైడర్ తొలిగించే వరకు జనసేన పోరాడుతుంది. ఈ ప్రభుత్వానికి ఇంకా మూడు నెలలు మాత్రమే గడువు మిగిలి ఉంది" అని నాదెండ్ల వ్యాఖ్యానించారు.

## మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రాజీనామా

**(మొదటిపేజి తరువాయి)** అప్పగించింది. ఈ నేపథ్యంలోనే ఆర్కే అసంతృప్తికి గురై రాజీనామా చేసినట్లు సమాచారం. రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడారు. "ఎమ్మెల్యే పదవికి, వైకాపాకు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశా. స్పీకర్ కార్యాలయంలో లేఖను అందజేశాను. దీన్ని ఆమోదించాలని స్పీకర్‌ను కోరా. రాజీనామాకు గల కారణాలను త్వరలో తెలియజేస్తా"అని ఆయన చెప్పారు.

# 'ఇస్తాం.. చేస్తాం.. తెస్తాం.. జగనన్న ఎగ్గొట్టిన హామీల లిస్ట్ ఇదీ..'

## మాజీ మంత్రి గంటా ట్వీట్

**జగన్ మాట తప్పి మడమ తిప్పారు..హామీలు ఎగ్గొట్టారు**
**వీటిలో సీపీఎస్ రద్దు, ప్రత్యేక హెూదా, పోలవరం**
**పూర్తి చేయడం తదితర ముఖ్య హామీలు ఉన్నాయి**
**ప్రాముఖ్యత తక్కువ ఉన్న హామీలను బయటకు తీస్తే..**
**ఈ జాబితాకు మరో మూడింతలు అవుతుంది**
**మీ ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడంలో చతికిలపడింది**
**మీరు చెప్పిన సంక్షేమం సంక్షోభంలో పడింది**
**మీ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమయ్యారు**
**ఈ సారి మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు**

**"ఇస్తాం.. చేస్తాం.. తెస్తాం.. కడతాం.." అని చెప్పడం తప్ప సీఎం జగన్ చేసిందేమీ లేదని తెదేపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.**



**విశాఖపట్నం:** "ఇస్తాం.. చేస్తాం.. తెస్తాం.. కడతాం.." అని చెప్పడం తప్ప సీఎం జగన్ చేసిందేమీ లేదని తెదేపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. జగన్ మాట తప్పి మడమ తిప్పారని.. హామీలు ఎగ్గొట్టారని విమర్శించారు. వైకాపా అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాల 9 నెలలు పూర్తయిన సందర్భంగా 'జగనన్న ఎగ్గొట్టిన హామీల లిస్టు' పేరుతో ఆ జాబితాను గంటా శ్రీనివాసరావు ట్విటర్ (ఎక్స్) వేదికగా పోస్ట్ చేశారు. వీటిలో సీపీఎస్ రద్దు, ప్రత్యేక హెూదా, పోలవరం పూర్తి చేయడం తదితర ముఖ్య హామీలు ఉన్నాయి. ఇవి టాప్ 50 మాత్రమేనని.. ప్రాముఖ్యత తక్కువ ఉన్న హామీలను బయటకు తీస్తే ఈ జాబితాకు మరో మూడింతలు అవుతుందన్నారు. "మీ ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ అమలు చేయడంలో చతికిలపడింది. మీరు చెప్పిన సంక్షేమం సంక్షోభంలో పడింది. మీ అరాచక ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ సారి మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు. మీ ప్రభుత్వానికి దుకాణం సర్దుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని గుర్తుంచుకోండి జగన్ మోహన్‌రెడ్డి గారు.. బై జగన్... బై బై జగన్.." అంటూ గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# యువ న్యాయవాదులకు అండగా లా నేస్తం

## వైఎస్సార్ లా నేస్తం నిధులు విడుదల చేసిన సీఎం

**జూనియర్ న్యాయవాదులకు తోడుగా నిలబడే కార్యక్రమం....రెండోవిడత వైఎస్సార్ లా నేస్తం నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి**

**రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు రూ.5,000 స్టైఫండ్ ...వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఇప్పటివరకు 6069 మంది న్యాయవాదులకు మేలు జరిగింది**

**నాలుగున్నరేళ్లలో రూ.49.51 కోట్లు అందించాం...రూ.100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశాం...పేదవాడి తరపున న్యాయవాదులంతా ఔదార్యం చూపించాలి**

**కోవిడ్ సమయంలోనూ యువ లాయర్లకు ప్రభుత్వం అండగా నిలబడింది...నాలుగేళ్లుగా యువ లాయర్లకు అండగా ఉంటున్నాం : ఏపీ సీఎం జగన్**

**అమరావతి:** జూనియర్ న్యాయవాదులకు తోడుగా నిలబడే కార్యక్రమం ఇదని, ఇవాళ 2,807 మంది న్యాయవాదులకు మేలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అన్నారు. రాష్ట్రంలో జూనియర్ న్యాయువాదులకు అండగా ఉంటున్న రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి సంబంధించి రెండోవిడత వైఎస్సార్ లా నేస్తం నిధులను తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం బటన్ నొక్కి విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5,000 స్టైఫండ్ చొప్పున ఈ ఏడాది జూలై నుంచి డిసెంబర్ వరకు ఆరునెలలకు ఒక్కొక్కరికి రూ.30 వేల వంతున మొత్తం రూ.7,98,95,000ను వారి ఖాతాల్లో జమచేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, వైఎస్సార్ లా నేస్తం ద్వారా ఇప్పటివరకు 6069 మంది న్యాయవాదులకు మేలు జరిగిందన్నారు. నాలుగున్నరేళ్లలో రూ.49.51 కోట్లు అందించాం. రూ.100 కోట్లతో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశాం.పేదవాడి తరపున న్యాయవాదులంతా ఔదార్యం చూపించాలి. కోవిడ్ సమయంలోనూ యువ లాయర్లకు ప్రభుత్వం అండగా నిలబడింది. నాలుగేళ్లుగా యువ లాయర్లకు అండగా ఉంటున్నాం. పేదలకు యువ లాయర్లు న్యాయం చేయాలి" అని సీఎం జగన్ పిలుపునిచ్చారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే.. ఈ రోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమానికి ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నాం... వరుసగా నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ లా నేస్తం అనే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ



వస్తున్నాం.. లా పూర్తి చేసుకొని తమ వృత్తిలో తాము నిలబడేందుకు, ఆ నిలబడే సమయంలో వారికి ప్రోత్సాహకంగా ఉండేందుకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తర్వాత మూడేళ్లపాటు సంవత్సరానికి రూ.60 వేలు అంటే నెలకు రూ.5 వేల చొప్పున మూడేళ్లకు రూ.లక్షా 80 వేలు ఇస్తున్నాం... వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా వారికి తోడుగా ఉంటున్నాం... మనం చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా దాదాపు ఈ ఏడాదికి సంబంధించి రెండో విడతలో 2,807 మంది అడ్వొకేట్ చెల్లెమ్మలు, తమ్ముళ్లకు ఈరోజు మంచి జరిగిస్తూ దాదాపు 8 కోట్లు బటన్ నొక్కి ఒక్కొక్కరికి 30 వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నాం... నాలుగేళ్లలో మొత్తంగా వైయస్సార్ లా నేస్తం ద్వారా 6,069 మంది జూనియర్ అడ్వొకేట్లకు మంచి జరిగిస్తూ మనందరి ప్రభుత్వం ఖర్చు చేసిన అమౌంట్ రూ.49.51 కోట్లు... ఇటువంటి అడ్వొకేట్లకు వాళ్ల ఇనీషియల్ స్టేజ్‌లో నిలదొక్కుకొనేందుకు ప్రభుత్వం మంచి చేస్తూ అడుగులు ముందుకేస్తోంది.. ఈ కార్యక్రమం ద్వారా వాళ్ల ప్రొఫెషన్‌లో వాళ్లు నిలదొక్కుకోవడం, తర్వాత ఇదే మంచిని జ్ఞాపకం ఉంచుకొని పేదవాళ్ల పట్ల అదే ఔదార్యం చూపించే మంచి సంస్కృతికి మనం చేసే ఈ కార్యక్రమం





మంచి ముందడుగు అవుతుంది.. అడ్వొకేట్లందరూ బాగుండాలని, వారి కోసం మనసారా ఆలోచనలు చేసి మంచి జరగాలని తపిస్తూ వాళ్ల కోసం వైయస్సార్ లా నేస్తమే కాకుండా రూ.100 కోట్లతో అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్టును స్థాపించాం... అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో, లా సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ ఇద్దరూ సభ్యులుగా ఆ ట్రస్టులో ఉంచుతూ రూ.100 కోట్లు కేటాయింపు చేశాం.. ఆ కేటాయింపు వల్ల కోవిడ్ సమయంలో వీళ్లందరికీ చాలా మంచి జరిగింది. వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం తరఫున వేగంగా అడుగులు పడ్డాయి. 643 మందికి కోవిడ్ సమయంలో వీళ్ల కుటుంబాలకు రూ.52 లక్షలు డబ్బులు ఇవ్వడం జరిగింది ఇబ్బందుల్లో ఉన్న అడ్వొకేట్స్‌ను ఆదుకుంటూ 7,733 మందికి రూ.11.56 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. మరో 14,848 మంది అడ్వొకేట్లకు మెడిక్లెయిమ్ పాలసీ కింద రూ.11.41 కోట్లు చెల్లించడం జరిగింది రూ.25 కోట్లు ఈ ఫండ్ నుంచి ఇచ్చి అడ్వొకేట్ కమ్యూనిటీకి తోడుగా నిలబడగలిగింది.

# జైవీర్‌కు పదవి ఇవ్వాలని అడగలేదు

## మాజీ మంత్రి జానారెడ్డి

**కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.జానారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంను జానారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.**

**హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.జానారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంను జానారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దాదాపు గంటసేపు వీరిద్దరూ వివిధ అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా జానారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన్ను కలిశారు. అనంతరం జానారెడ్డి మీడియాతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి అందరూ సహకరించాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాభిమానం సొంతం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించానని తెలిపారు. "సీఎం, మంత్రులు





ఐకమత్యంతో పనిచేయాలి. నేను ప్రభుత్వంలో భాగస్వామిని కాను.. అంత అవసరం లేదు. ప్రజలు ఇచ్చిన ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని వారికి సూచించా. మాజీ సీఎం కేసీఆర్‌కు గాయం కావడం బాధాకరం. నేను ఆయన్ను పరామర్శించా. కేసీఆర్ త్వరగా కోలుకోవాలి. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తన సూచనలు ఇవ్వాలి. నల్గొండ పార్లమెంట్‌కి పోటీ చేస్తా అని గతంలో అన్నాను. పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తాను. ఉమ్మడి రాష్ట్రంలో 15 ఏళ్లు మంత్రిగా ఉన్నా. నా కుమారుడు జైవీర్‌కు పదవి ఇవ్వాలని అడగలేదు. ప్రస్తుతం అతడు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన ఇంకా జూనియర్.. ఇప్పుడే పదవులు అడగలేం. ఇవ్వడం కూడా సమంజసం కాదు" అని జానారెడ్డి అన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో 'ఆర్టికల్ 370' రద్దు

# రాజ్యాంగబద్ధమే

## సుప్రీం కీలక తీర్పు

**జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ నిబంధన తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనని తెలిపింది. అయితే, అక్కడ వీలైనంత త్వరగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రాన్ని ఆదేశించింది.**



**దిల్లీ:** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే అని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ అంశంపై పిటిషనర్ల వాదనను తోసిపుచ్చిన రాజ్యాంగ ధర్మాసనం.. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. "జమ్మూకశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాల్ చేయలేరు. భారత్‌లో విలీనం తర్వాత జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదు. అప్పట్లో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదు. దాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది. హక్కుల విషయంలో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదు. మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో అది సమానమే. ఆర్టికల్ 1, ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ తీర్పును వెలువరించారు.

**అప్పటిలోగా ఎన్నికలు నిర్వహించాలి..** ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ నుంచి లద్దాఖ్‌ను విభజించి దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించడాన్ని కూడా సుప్రీంకోర్టు సమర్థించింది. అయితే, ప్రస్తుతం కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహెూదాను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2024 సెప్టెంబరు 30వ తేదీలోగా జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

**మానవహక్కుల ఉల్లంఘనలపై దర్యాప్తు జరగాలి..** ఆర్టికల్ 370 రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తం మూడు తీర్పులు వెలువరించింది. సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్ కలిసి ఒక తీర్పు వెలువరించగా.. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో రెండు తీర్పులను వెల్లడించారు. ఈ సందర్భంగా జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ.. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవహక్కుల ఉల్లంఘనలపై దర్యాప్తు జరగాలని అన్నారు. ఇందుకోసం ఓ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. 1980 నుంచి జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తు చేపట్టాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను కల్పించే 370 ఆర్టికల్‌ను కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జమ్మూకశ్మీర్‌కు చెందిన పలు పార్టీలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టు 2 నుంచి సుదీర్ఘంగా విచారణ జరిపింది. సెప్టెంబరు 5న తన తీర్పును రిజర్వులో ఉంచింది. తాజాగా సోమవారం ఆ తీర్పును వెలువరించింది.

## ఖలిస్థానీల లక్ష్యంగా 'సీక్రెట్ మెమో' వార్తలు.. తీవ్రంగా ఖండించిన భారత్

దిల్లీ: ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల అమెరికాకు చెందిన ఆన్‌లైన్ మీడియా సంస్థ 'ది ఇంటర్‌సెప్ట్' ఓ కథనాన్ని ప్రచురించింది. అందులో న్యూదిల్లీపై తీవ్రమైన ఆరోపణలు చేసింది. పశ్చిమ దేశాల్లో ఆశ్రయం పొందుతున్న కొన్ని సిక్కు సంస్థలను అణచివేసేలా భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆరోపించింది. "ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉత్తర అమెరికాలోని తమ ఎంబసీలకు భారత విదేశాంగ శాఖ ఓ 'సీక్రెట్ మెమో' జారీ చేసింది. అందులో భారత నిఘా సంస్థలు దర్యాప్తు చేస్తున్న పలువురు ఖలిస్థానీ ఉగ్రవాదుల జాబితా ఉంది. ఆ సిక్కు వేర్పాటువాదులను అణచివేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని అందులో ఆదేశాలిచ్చింది" అని ఆ కథనంలో పేర్కొంది. దీంతో ఇది కాస్తా తీవ్ర దుమారం రేపింది. కాగా.. ఈ కథనాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేశారు. "ఇలాంటి నివేదికలు అవాస్తవమని, అవన్నీ పూర్తిగా కల్పిత కథనాలని మేం గట్టిగా నొక్కి చెబుతున్నాం. ఎలాంటి సీక్రెట్ మెమోను దిల్లీ జారీ చేయలేదు. ఇది భారత్‌కు వ్యతిరేకంగా సాగుతున్న తప్పుడు ప్రచారంలో భాగమే. ఈ కథనాన్ని ప్రచురించిన అవుట్‌లెట్.. పాక్ ఇంటెలిజెన్స్ ప్రోద్బలంతో నకిలీ వార్తలను ప్రచారం చేస్తుందన్న విషయం అందరికీ తెలిసిందే. తమ విశ్వసనీయతను పణంగా పెట్టి మరీ కొందరు ఇలాంటి తప్పుడు కథనాలను ప్రచారం చేస్తుంటారు" అని విదేశాంగ శాఖ తీవ్రంగా దుయ్యబట్టింది. ఈ ఏడాది జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. ట్రూడో ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



# కన్నడ,ఉర్దూ ప్రాంతీయ భాషలను కాపాడుకుందాం

## ప్రాణాలనర్పించైనా కన్నడ,ఉర్దూ భాషలను రక్షించుకుంటాం...కర్ణాటక నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు భీమాశంకర్ పాటీల్

**హొళగుంద డిసెంబర్ 11 సీమకిరణం:-** ప్రాంతీయ భాషలైన కన్నడ,ఉర్దూ భాషలను కాపాడుకోవడానికి తమ ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధమని కర్ణాటక నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు భీమాశంకర్ పాటీల్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ తో కలిసి స్థానికంగా సి బి ఎస్ సి అఫిలియేటెడ్ సిలబస్ వల్ల నష్టపోతున్న కన్నడ ఉర్దూ మాధ్యమాల గురించి ఆయన్ను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కన్నడ ఉర్దూ భాషలు మైనారిటీ భాషలుగా ఉంటూ వెనుకబాటు తనానికి గురవుతున్నాయని ఆక్రోశం వెలిబుచ్చారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న పాఠశాలలో కన్నడ ఉర్దూ మాధ్యమ విద్యార్థులకు బలవంతంగా సిబిఎస్ఇ అఫిలియేటెడ్ భాషలను అంటి పెట్టడం ద్వారా విద్యార్థులు విద్యకు దూరమవ్వాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. కన్నడ ఉర్దూ భాషలకు సీబీఎస్ఈ సిలబస్ ఓ అడ్డంకిగా ఏర్పడిందని దీనిద్వారా కన్నడ మాధ్యమా మరియు ఉర్దూ మాధ్యమ విద్యార్థులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందన్నారు. ఆర్టికల్ 350 బి ద్వారా ప్రాంతీయంగా ఉండి వెనుకబాటు తనానికి గురవుతున్న కన్నడ ఉర్దూ మరియు ఏ ఇతర ప్రాంతీయ భాషలను కూడా పిల్లల ఇష్టానుసారంగా చదువుకునే వెసులుబాటు ఉందని ఆయన ప్రధానోపాధ్యాయులకు తెలియపరిచారు. ఈ మూలంగానే విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ను బలవంతంగా రుద్దటాన్ని వారు వ్యతిరేకిస్తూ దీనిపై తాము ప్రజా వ్యతిరేక విధానాలను చేపడుతున్న ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలకు సైతం సిద్ధమని హెచ్చరించారు.






ఇదే విషయంపై తాము విద్యార్థులను విద్యాభ్యాసం నుంచి దూరం చేస్తున్న సీబీఎస్ఈ సిలబస్కు వ్యతిరేకంగా కోర్టును కూడా ఆశ్రయించేందుకు సిద్ధమన్నారు. ఇదే విధంగా కర్ణాటక ప్రాంత సరిహద్దు ప్రాంతంలో ఉన్న తెలంగాణ ఆంధ్ర మహారాష్ట్ర కేరళ తమిళనాడు తదితర ప్రాంతాలలో పోరాటాలు సాగించి ప్రాంతీయంగా ఉన్న భాషల ను పాఠశాలలో చదివేందుకు తాము న్యాయబద్ధంగా పోరాటం సాగించి అక్కడ గెలిచామని ఇక్కడ కూడా న్యాయబద్ధంగా కోర్టు నాశ్రయించి స్థానిక పాఠశాలలో కన్నడ ఉర్దూ మాధ్యమాలలో విద్యార్థులు చదివేల చర్యలు చేపడుతామని సూచించారు. కన్నడ ఉర్దూ భాషలపై మక్కువ చూపిన స్థానిక కన్నడ యువక సంఘం మరియు ఉర్దూ యువక సంఘాలను ఆయన అభినందించారు. అనంతరం ఎంతో శ్రమించి తమ సమస్యను పరిష్కరించేందుకు బెంగళూరు నుంచి ఇక్కడికి విచ్చేసిన నవనిర్మాణ సేన కర్ణాటక అధ్యక్షులైన భీమా శంకర్ పార్టీ మరియు రాష్ట్ర కార్యదర్శి డి విజయ్ కుమార్ లను స్థానిక కన్నడ మరియు ఉర్దూ సంఘం నాయకులు శివశంకర్ గౌడ్ గవిసిద్ధన గౌడ్ రుద్ర గౌడ్ తదితరులు ఆయనను శాలువా పూలమాలలతో సత్కరించారు. అలాగే ఆయన కూడా స్థానిక ప్రధానోపాధ్యాయుడు నజీర్ అహ్మద్ను శ్రీ శరణబసవ చిత్రపటం అందించి ప్రధానోపాధ్యాయులను, మరియు కన్నడ యువక సంఘం నాయకులు శివశంకర్ గౌడ్ లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక నవనిర్మాణ సేన రాష్ట్ర కార్యదర్శి డి విజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు జి కీర్తి కుమార్ బళ్లారి నగర అధ్యక్షులు యువరాజు బళ్లారి నగర ఉపాధ్యక్షులు వెంకటేష్ బయలురు కన్నడ సంఘ యువత సంఘం నాయకులు ఉర్దూ యువక సంఘం నాయకులు హమీద్, సుభాన్, అల్లా బకాష్, ఎస్ఎంసి చైర్మన్ సిద్ధప్ప ,మెంబర్లు మంగయ్య, కన్నడ ఉపాధ్యాయులు విజయలక్ష్మి తిప్పేస్వామి దొడ్డ బసప్ప, గ్రామస్తులు పుట్టప్ప బసవ తదితరులు పాల్గొన్నారు.

---

అక్రమ అరెస్ట్ చేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మరియు

## జనసేన పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలి: సిజి రాజశేఖర్

**పత్తికొండ డిసెంబర్ 11సీమకిరణం :** అక్రమ అరెస్ట్ చేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మరియు జనసేన పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలి ఆయన డిమాండ్ చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ బాధ్యుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారికి ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా అలాగే పోలీస్ స్టేషన్ తరలించడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదు, అందరికి ఉపయోగపడే విశాఖలోని టైకూన్ కొడాలి నుంచి వీఐపీ వెళ్లే మార్గాన్ని మోసివేయడం దుర్మార్గమైనటువంటి చర్య మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు, ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి, కానీ ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం, జగన్మోహన్ రెడ్డి గారికి ఈ వైసీపీ ప్రభుత్వానికి అలవాటైపోయింది, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్టు చేయడం, ప్రజాస్వాములో సరైన పద్ధతి కాదు, ప్రశ్నించే వారిని నానాక చిత్రహింసలకు గురిచేసి అక్రమ కేసులు బనాయించి జైల్లో కూర్చోబెట్టడం ఇలాంటి పెరికిపంద చర్యలు పాటించడం ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, ప్రశ్నించే సమయం కూడా ఇవ్వకుండా, ప్రజలందరికీ ఉపయోగ పడే పనులు చేస్తూ ఉంటే ప్రతిపక్షాలు ఎందుకు విమర్శిస్తాయని ఆలోచన చేయాలని, ప్రస్తుత ప్రభుత్వానికి తెలియజేశారు, ఇకనైనా మీ పెరికిపంద చర్యలు మానుకోకపోతే ప్రజలే రేపు రాబోవు ఎన్నికలలో మీకు బుద్ధి చెప్తారు అన్నారు. ప్రశ్నించిన వారిని అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం కాకుండా ప్రశ్నించే అంత తప్పు మా ప్రభుత్వం ఏం చేసిందని ఆత్మసాక్షిగా పరిశీలన చేసుకొని ప్రజలందరినీ ఉచిత పథకాల ద్వారా మభ్య పెట్టడం కాకుండా నీతిగా నిజాయితీగా ప్రవర్తించాలని ప్రజలకు ఉపయోగపడే నాయకులని హర్షించే విధంగా ప్రభుత్వం నడుచుకోవాలని అంతేకానీ ఇలా ప్రశ్నించే ప్రతి ఒక్కరిని అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం, మీ ప్రభుత్వం చేతకానితనమే అని ఎద్దేవా చేశారు ఏది ఏమైనా అక్రమంగా అరెస్టు చేసిన జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారిని మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులను అలాగే వీర మహిళను వెంటనే విడుదల చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, ఇస్మాయిల్, నూర్ భాషా, ధనుంజయ, రాజశేఖర్, మొదలగువారు పాల్గొన్నారు.



---

సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని వర్గాల

## ఉద్యోగులకు భద్రతను కల్పించాలి

**హొళగుంద డిసెంబర్ 11సీమకిరణం:** సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న అన్ని వర్గాల కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు భద్రతను కల్పించాలని సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టులో పనిచేస్తున్న పలువురు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ డిటిపి, ఎంఐఎస్ ,సి ఆర్ ఎం టి, ఐఈ ఆర్ టి, ఉద్యోగులు సోమవారం ఆలూరు మండల విద్యాధికారి 1 కోమలాదేవి, ఎంఈఓ 2 ,చిరంజీవి రెడ్డిలకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అందించాలని, మినిమం టైమ్ ఆఫ్ స్కేల్ ప్రాతిపదికన వారికి హెచ్ఆర్ఏ,డీఏ లను కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లో భాగంగా 10 లక్షల రూపాయలను అందించాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులను మంజూరు చేయాలని, పదవీ విరమణ గడువు 62 సంవత్సరాలకు పెంచాలని, ఫీల్డ్ లో తిరిగే వారికి ఎఫ్ టి ఏ లో, రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను వారికి పొందుపరుస్తూ, బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేయాలని ఆధ్యాకాకుండా పోలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఎంఈఓ లకు అందజేశారు. ఇందుకు స్పందించిన ఎంఈఓలు స్పందిస్తూ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ అహమ్మద్(డీటీపీ), రామక్రిష్ణ (మెసెంజర్),లక్ష్మన్న ( సి ఆర్ పి), వీరభద్ర అయ్య ( సి ఆర్ పి),గాదిలింగ ( సి ఆర్ పి),బాబర్ బాషా ( సి ఆర్ పి),రామదాసు ( ఐ ఈ ఆర్ టి),అరుణ్ జ్యోతి ( ఐ ఈ ఆర్ టి), వీరాస్వామి ( పి ఆర్ టి),రాజేశ్వరి ( పి ఆర్ టి), తదితరులు పాల్గొన్నారు.



---

ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

## కార్తీక వనభోజనాలు

**కావలి డిసెంబర్ 11 సీమకిరణం :** కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని ఎల్డర్స్ క్లబ్ అధ్వర్యంలో కార్తిక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల క్రితం ఎల్డర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కు అనుబంధంగా కావలిలో స్థాపించబడిన ఎల్డర్స్ క్లబ్ కావలి ఆధ్వర్యంలో "కులాలకు అతీతంగా కార్తీక వనభోజనాలు అత్యంత ఉత్సాహంగా , వినోదకార్యక్రమాలు , ఆటల పోటీలు , ప్రబోధాత్మక పాటల ఆలాపనలమధ్య విజయవంతంగా జరిగాయి ఏల్డర్స్ క్లబ్ సభ్యులు చెప్పారు. క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య ,అధ్యక్షులు జె బి ఎం నాయుడు ,ఉపాధ్యక్షులు,కే . గోపీకృష్ణ , సి.శారద ట్రెజరర్ విద్యాసాగర్ , కార్యవర్గ సభ్యులు .., పార్వతీ శంకర్ , విద్యావతి , సుగుణ మొదలగు సభ్యుల నిర్వహణలో ఎల్డర్స్ వయసుకు తగినట్లు వివిధ వినోద భరిత ఆటలపోటీలు స్త్రీ – పురుష విభాగాల్లో జరిగాయి .10 గంటలకు కావలి చెరువు సమీపం లోని లక్ష్మీనరసింహ స్వామి గుడి సమీపంలో వృక్ష సముదాయం వద్ద వనభోజనాలు కార్యక్రమానికి దాదాపు యాభై మంది ఎల్డర్స్ క్లబ్ సభ్యులు కుటుంబ ,బంధు మిత్ర సమేతంగా చేరుకోగా ,క్లబ్ సభ్యులు కావలి ఘంటశాల ఏ . రామచంద్రరావు "దేవదేవ ధవళాచల శంకర " పాట పాడగా వినోద భరిత ఆటలపోటీలు ప్రారంభించారు .మధ్యమధ్య లో ప్రముఖ గాయని ఉమాశర్మ, రామచంద్రరావు మధుర గీతాలు గానం చేస్తుంటే ఆటలపోటీలను పూర్తిచేసి, విజయాలకు బహుమతి ప్రదానం జరిగింది .అనంతరం 1.30 గంటలకు "రుచి –శుచి " గల శాఖాహార భోజనాన్ని ప్రకృతి ఒడిలో హరిత వృక్షాల కింద వడ్డన చేశారు. ఆ దగ్గరి గిరిజన కాలనీ వాసులకు అన్న సంతర్పణ , వస్త్ర దానం చేశారు. దంపతులుగా వనభోజనాలకు హాజరైన సభ్యులకు ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు.. ఈ కార్యక్రమాన్ని ఆర్థికంగా ప్రోత్సహించిన వీరాస్వామి దంపతులకు చిరు సత్కారం చేశారు .కార్తీక మాస వనభోజనాల ను మన పూర్వికులు సంఘీభావం,స్నేహం సౌహార్ద్రతల పునర్వికాసాని కి ఏర్పాటు చేశారని , ఒక కులం పేరుతోగాక కులాతీతం గా తాము ఏర్పాటుచేసుకున్న వనభోజనాలు సంఘటితశక్తిని పెంపొందిస్తాయని గౌరవాధ్యక్షులు బాలయ్య , తమ క్లబ్ నిర్వహించే పలురకాల కార్యక్రమాలను గూర్చి అధ్యక్షులు జెబిఎం నాయుడు వివరిస్తూ తాము ఏర్పాటు చేయదలచిన వృద్ధాశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వాధికారులు , ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారాన్ని అందించాలని విన్నవించుకున్నారు . నేటి మారుతున్న సామాజిక పరిస్థితుల్లో వృద్ధ తల్లిదండ్రులు సంతానానికి భారమై తగిన వృద్ధాశ్రమల కోసం వెదకుతున్నారని ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి ఎల్డర్స్ క్లబ్ ఆలోచనల్లో ఉన్న వృద్ధాశ్రమానికి రూపురేఖలు ఏర్పరచడం లో మద్దతు ఇవ్వలని కోరారు.





---

## ప్రజలందరి కృషితోనే ఎమ్మెల్యేగా గెలిచా.. కూనంనేనీ

**కొత్తగూడెం నియోజవర్గ ప్రజానీకం తరఫున ఎమ్మెల్యేగా ఉంటా కూనంనేని**

**విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 11 సీమకిరణం :** సిపిఎం కాంగ్రెస్ టిడిపి టీజేఎస్ ప్రజాపంథా పార్టీలు సమిష్టి కృషితోనే భారీ మెజార్టీతో గెలవడం జరిగిందని కొత్తగూడెం నియోజవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు సోమవారం మండలంలోని దేగలమడుగు గ్రామం వద్ద విజయోత్సవ ర్యాలీ ప్రారంభం జరిగింది ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు మహిళలు మంగళ హారతులు పూలమాలలతో కూనంనేనికి ఘన స్వాగతం పలికారు డప్పు చప్పులతో బాణా సంచలతో యువకులు సంబరాలు జరిపారు దేగల మడుగు గ్రామం నుండి సుమారు 2000 మందితో ఓపెన్ టాప్ వాహనంపై సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, వివిధ పార్టీల నాయకులతో ర్యాలీ ప్రారంభమైంది నాయకులగూడెం లోని ఆంజనేయస్వామి ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ కుమారి రామయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అక్కడనుండి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో కూనం నేని మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలంతో ఉండాలని సిపిఐ సిపిఎం ఐక్యంగా గెలుపు కోసం కృషి చేశానన్నారు ఉమ్మడి జిల్లాలో 8 కాంగ్రెస్ ఒకటి సిపిఐ గెలుపొందామని భద్రాచలం అనివార్య కారణాలతో కోల్పోవవలసి వచ్చిందని పదికి పది జిల్లా నుండి గెలిచిన ఘనత మనకే దక్కేదన్నారు. మన జిల్లాకు ముగ్గురు మంత్రులు వచ్చారని గతంలో వచ్చిన దాఖలు లేవన్నారు మల్లు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు కు మంత్రివర్గంలో మన జిల్లాకు అత్యధిక ప్రాధాన్యతసంతరించుకుందని తెలిపారు. మంగపేట లక్ష్మీదేవి పెల్లి నిమ్మల గూడెం కోమటిపల్లి గ్రామాలలో ఐటి హబ్ పారిశ్రామిక కేంద్రం గా మార్చాలని నా ఆలోచన ఎలా ఉందన్నారు. 80 వేల ఓట్లు రావడం అంటే మామూలు విషయం కాదని కొత్తగూడెం నియోజకవర్గం పుట్టిన తర్వాత ఇదే మొదటిసారి అని ఆనంద వ్యక్తం చేశారు కొత్తగూడెం నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యేగా ఉంటానని సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు టి పి సి సి సభ్యులు నాగ సీతారాములు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బందెల నరసయ్య సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, ప్రజాపంద నాయకులు వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



---

విజన్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి ఎముక సాంద్రత మరియు

## న్యూరోపతి స్క్రీనింగ్ క్యాంప్

**కాకినాడ / సామర్లకోట/డిసెంబర్ 11సీమకిరణం :** విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు ఎముకలు సాంద్రత న్యూరోపతి స్క్రీనింగ్ టెస్ట్ అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ సామర్లకోట లో నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మహెూన్నత్ మీడియాతో మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత క్యాంపు లో ఇన్సులేత ప్రతిష్ట ను బట్టి భవిష్యత్తులో ఫ్రాక్చర్స్ సంభవించే అవకాశం ఉందా లేదా, నరాలు బలహీనత,నరాలు బాధలు, అరికాలు మంటలు, తిమ్మిర్లు వాటి సమస్యలతో బాధపడే వాళ్ళందర్నీ గుర్తించి వాళ్లకి సరైన సదుపాయాలు కల్పించి సరైన మందులు ఇచ్చి తగిన జాగ్రత్తలు చెబుతూ ఆహార నియమాలు పాటిస్తూ మంచిగా చూసుకోవాలని ఆలోచనతో ఈ యొక్క ఉచిత క్యాంపు నిర్వహించడం జరిగిందని. ఈ క్యాంపు కోసం ఢిల్లీ నుండి బృందం వచ్చారు సుమారుగా 250 మంది పైగా ఉచిత క్యాంపులో రోగులు ఇందులో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క ఉచిత క్యాంపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని. ఈ ఉచిత క్యాంపు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 12 వేల రూపాయలు విలువచేసే పరీక్షలు ఈ క్యాంపు ద్వారా ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని. మరెన్నో భవిష్యత్తులో విజన్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని డా. మహెూన్నత్ తెలిపారు. ఈ ఉచిత ఎముకల డెన్సిటీ, న్యూరోపతి క్యాంపు కార్యక్రమంలో డా. మాధురి, ఢిల్లీ బృందం, విజన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ బృందం వారు పాల్గొన్నారు.







---

**హెూంమంత్రి తానేటి వనితను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్ పర్సన్ విజయలక్ష్మి**

**కొవ్వూరు డిసెంబర్ 11 సీమకిరణం :** రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితను కొవ్వూరుకు ఏఎంసీ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన ఉప్పులూరి విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. హెూంమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో మంత్రికి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియామక పత్రాలను హెూంమంత్రి చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న విజయలక్ష్మికి హెూంమంత్రి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. మార్కెటింగ్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని హెూంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు.




---


పదవ తరగతి కన్నడ మాధ్యమంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన వారికి

# 50 వేల రూపాయలను బహుమతిగా అందిస్తా...

**- కర్ణాటక నవనిర్మాణ సేన జాతీయ అధ్యక్షులు భీమా శంకర్ పాటీల్**

**హొళగుంద డిసెంబర్ 11 సీమకిరణం:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి కన్నడ మాధ్యమ విద్యార్థులు ఎవరైనా సరే పబ్లిక్ పరీక్షలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన వారికి 50 వేల రూపాయల బహుమతిని అందిస్తానని కర్ణాటక నవనిర్మాణ సేన జాతీయ అధ్యక్షులు భీమాశంకర్ పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఆయన కన్నడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులతో చర్చించి అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో సీబీఎస్ఈ సిలబస్ ద్వారా విద్యార్థుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందులోనూ కన్నడ ఉర్దూ మాధ్యమ విద్యార్థులు తమకు ప్రత్యేకంగా కన్నడ మరియు ఉర్దూ మాధ్యమంలో విద్యాభ్యాసం కొనసాగించాలని ఇందుకు ఆయన ప్రజాప్రతినిధులను అలాగే ఉన్నతాధికారులు దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లాలని విద్యార్థులు ఆయనకు తెలిపారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన స్పందిస్తూ కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఆంధ్ర ప్రాంత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అటు కర్ణాటక ఇటు ఆంధ్ర ప్ర



భుత్వాలతో చర్చించి సమస్యను పరిష్కరించేలా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. అయితే విద్యార్థులు మాత్రం రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో కన్నడ మాధ్యమంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణులైన వారికి తమ సంస్థ తరఫున తాము 50వేల రూపాయల పారితోషికాన్ని బహుమతిగా అందిస్తానని ఇందుకు విద్యార్థులు కన్నడ మాధ్యమంలో మొదటి స్థానం కైవసం చేసుకొనేందుకు విద్యార్థులు పోటీపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక నవనిర్మాణ సేన సంస్థ నాయకులు విజయ్ కుమార్, యువరాజు ,వెంకటేష్ బేలూరు, స్థానిక కన్నడ మరియు ఉర్దూ సంఘం నాయకులు శివశంకర్ గౌడ్ ,గవి సిద్ధప్ప , పుట్టప్ప,బసవ,రుద్ర గౌడ్ హమీద్ సుభాన్ అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మొలగవల్లి లో రాష్ట్రస్థాయి
# కబడ్డీ పోటీలు

**ఆలూరు/హొళగుంద డిసెంబర్ 11సీమకిరణం :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని ఆర్గనైజర్ లోకేష్, శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా 17 వ తేదీన రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం , వాళ్ల సోదరులు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. మొదటి బహుమతి గుమ్మనూరు జయరాం మంత్రి 51000, రెండవ బహుమతి మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ 25000, మూడవ బహుమతి హరే రామ తిక్కన్న 10116, నాలుగో బహుమతి లోకేష్ 5116లు అందజేస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 550 ఎంట్రీ ఫీజు ఉంటుందని, భోజనం వసతి కల్పిస్తాము అని తెలిపారు. చివరి తేదీ 15వ తేదీ అని, కబడ్డీ పోటీలు 16వ తేదీ 17వ తేదీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంపియర్ నిర్ణయమే తుది నిర్ణయాన్ని, ఒక జట్టులో ఆడిన వ్యక్తులు ఇతర జట్టులో ఆడకూడదని తెలిపారు. పోటీలకు సంబంధించి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లుకు 9014155679,7780798441 సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

### సిఈసి సభ్యులు కొత్తకోట ఆధ్వర్యంలో దిగ్విజయంగా సాగుతున్న
## "వై ఏపి నీడ్స్ జగన్" కార్యక్రమాలు

**ఓ.డి.సి మండలంలో జోరుగా ప్రచారం చేస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి**

**పుట్టపర్తి డిసెంబర్ 11సీమకిరణం:** పుట్టపర్తి నియోజకవర్గం ఓబులదేవర చెరువు మండలంలోని మిట్టపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మల్లాపల్లి,మిట్టపల్లి వణుకువారి పల్లి



,మరియు ఇనగలూరు పంచాయతీలో గాజుకుంటపల్లి , రామిరెడ్డిపల్లి ఇనగలూరు గ్రామాల్లో వైయస్సార్సీపి రాష్ట్ర సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, ఆయన



తనయుడు చక్రధర్ రెడ్డి లు "వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడానికి వై ఎపి నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వము సంక్షేమ పథకాలను ఈ విధంగా అందించలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రతి ఒక్కరికి ఏదో ఒకరూపంలో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కిందన్నారు. మరొక్కసారి 2024 లో సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పుంగనూరు పులిపై తీవ్రంగా మండిపడ్డ
## పుట్టపర్తి ఫైర్ బ్రాండ్ మారుతి రెడ్డి

**ప్రభుత్వం జీవోను కాలరాస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు ఆరోపణలు**

**నియోజకవర్గ రైతుల పట్ల ప్రశ్నించిన మారుతి రెడ్డి**

**పుట్టపర్తి డిసెంబర్ 11 సీమకిరణం :** హంద్రీనీవా నీటి కేటాయింపులలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గానికి కేటాయించిన 3టీఎంసీల నీటిని



పుంగనూరుకు తరలించుకుపోవడం దారుణమని టీడీపీ పుట్టపర్తి నియో జకవర్గ అధికార ప్రతినిధి మారు తీరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పుట్ట పర్తిలో విలేఖరుల సమావేశం నిర్వ హించిన ఆయన నియోజకవర్గంలో నీరు లేక రైతులు అల్లాడిపోతున్నార న్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కృషి వల్ల వచ్చిన నీటితొ బుక్కపట్నం చెరువు 0.5 టీఎంసీ నింపి, మిగతా 193 చెరువులు నింపి తర్వాత చిత్తూరుకు నీటిని తరలించుకోవాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని స్పష్టం చేశారు. కాని దీనిని కాలరాస్తు పుంగనూరుకు తరలించడం ఏంటని ప్రశ్నించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఓన్లీ పుంగునూరుకు మాత్రమే మంత్రా, రాష్ట్రానికి కాదా? ఇక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు ఆయనకు అర్థం కావడం లేదా? అని మారుతీ రెడ్డి ప్రశ్నించారు.ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి హంద్రీనీవా నీటితో బుక్కపట్నం, 193 చెరువులు నింపాలని కోరారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమాన్ని చేయడం జరుగుతుందని మారుతీ హెచ్చరించారు.

## శివాలయాలకు పోటెత్తిన భక్తులు

**దీపాలు ద్వారా శివుని యొక్క లింగాకారం**

**భక్తిశ్రద్ధలతో శివునికి భక్తులు ప్రత్యేక పూజలు**

**దేవనకొండ డిసెంబర్ 11సీమకిరణం** మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీక మాసం నాలుగవ సోమవారం రోజు మహిళా మణులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్తీక



దీపాలను దీపోత్స వాలను వెలిగించి నారు. శివుని యొ క్క లింగాకార స్వ రూపానికి ప్రమిధ లచే దీపారాధన చేయటం జరిగిన ది. ఈ కార్యక్ర మానికి ఆకుల శం కరప్ప దంపతులు, వలకొండ నాగరాజు రాజయ్య దంపతులు, శ్రీ సాయి ఫర్టిలైజర్స్ రాముడు దంపతులు, నెంబిరామయ్య దంపతులు, నెంబి నాగరాజు దంపతులు, కార్తీక మాసం దీపారాధన కార్యక్రమానికి చేయూత నిచ్చారు. ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమా లకుకూడా ఇదే విధంగా సంపూర్ణ సహకారాలను అందిస్తారని దేవనకొండ ప్రజలను కోరుకుంటున్నారు.

# దళిత శంఖారావం సభను విజయవంతం చేయండి

**రుద్రవరం డిసెంబర్ 11 సీమకిరణం :** ఈనెల 14వ తేదీన నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత శంఖారావం సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి రాజారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు మరియు దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో 14 వ తేదీ గురువారంతేదిన నంద్యాల



జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత శంఖారావం సమావేశం నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. కావున ఈ కార్యక్రమమును ఎస్సీ విభాగం నందు వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంటు అసెంబ్లీ మండల ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు అందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దామోదరం నాగశేషులు, తెలుగు యువత ఉపాధ్యక్షులు మెట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### జనవరి 1, నుంచి అహోబిలం నల్లమల అడవుల్లో పూర్తిగా
## ప్లాస్టిక్ నిషేధం

**: రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు**

**రుద్రవరం డిసెంబర్ 11 సీమకిరణం** 2024 జనవరి 1 నుంచి అహోబిలం నల్లమల అడవుల్లో పూర్తిగా ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినట్లు రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి



శ్రీపతి నాయుడు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక ఫారెస్ట్ కార్యాలయంలో విలేకరులతో మా ట్లాడారు. అహోబిలం నల్లమల్ల అడవుల్లో ఎగువ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి, పావన లక్ష్మీనరసింహస్వామి, క్షేత్రాలు ఉన్నందున భక్తులు ప్రతిరోజూ అధిక సంఖ్యలో వెళ్లి క్షేత్రాలను దర్శించుకుంటారన్నారు. ఈ సమయంలో భక్తులు ఎక్కువగా ప్లాస్టిక్ తో తయారుచేసిన కవర్లు ఇతర వస్తువులను ఉపయోగిస్తున్నారన్నారు. దారిలో వీటిని ఎక్కడ పడితే అక్కడ పడవేస్తున్నారన్నారు. అడవుల్లో సంచరించే జంతువులు వన్యప్రాణులు వీటిని తినడం వల్ల మృత్యువాత పడుతున్నాయన్నారు. అంతేకాకుండా అడవుల్లో ప్లాస్టిక్ తో తయారు చేసిన వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడవేయడం వల్ల వర్షాలు కురిసిన సమయంలో నీరు భూమిలోకి వెళ్లకుండా వాగులు వంకల ద్వారా బయటకు వెళ్లడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. అందువల్ల అహోబిలం నల్లమల అడవుల ప్రాంతాల్లో పూర్తిగా ప్లాస్టిక్ నిషేధించడం జరిగిందన్నారు. ఎవరైనా ప్లాస్టిక్ తయారుచేసిన వస్తువులను కవర్స్ ను అడవులకు తీసుకొని పడ వేస్తే అటువంటి వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రయాణికులు, భక్తులు, బాటసారులు, ఫారెస్ట్ అధికారులకు సహకరించి ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తుజ సిబ్బంది పాల్గొన్నారు.

### నాయి బ్రాహ్మణల కార్తీక వన సంరాధన
## మహోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 11 సీమకిరణం :** నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు కార్తీక మాసం సందర్భంగా సుజాతనగర్ నాయి బ్రాహ్మణ



సేవా సంఘం కుటుంబ సభ్యులు కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పిల్లలు మహిళలు పెద్దలు యువకులు పాల్గొని కార్తీక దామోదరుడికి ముందుగా దీప ధూప నైవేద్యాల తోటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని వనంలో ఉసిరి చెట్టును నాటి కలిసికట్టుగా ఐకమత్యం తోటి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా కుల పెద్దలు సంఘం నాయకులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల దైవ చింతనతో కూడుకొని పిల్లలకు రాబోయే తరానికి మంచి మార్గాన్ని చూపుతూ చెడు ఆలోచనలకు దూరంగా ఉంచుతూ భక్తి మార్గాన్ని తెలియజేయడమే ఈ కార్తీకమాసం ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా ఈ వనభోజన కార్యక్రమం అని పెద్దలు అన్నారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మరియు చుట్టుపక్కల ప్రాంత నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### లయన్స్ విజన్ ఆధ్వర్యంలో...
## నిత్యవసర సరుకులు పంపిణీ

**కాకినాడ రూరల్ డిసెంబర్ 11సీమకిరణం :** సర్పవరం జంక్షన్ లో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో లయన్ రమాసుందరి సౌజన్యంతో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర



సరుకుల పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ కష్టాలలో ఉండే వారికి ప్రతిఫలాపేక్ష లేకుండా సేవ చేయడమే జన్మ సార్థకతని అన్నారు. నిష్కల్మషమైన ప్రేమతో చేసే మానవసేవ మాధవ సేవ అవుతుందని అన్నారు. క్లబ్ అధ్యక్షురాలు ఎం. ప్రసూన మాట్లాడుతూ తమ క్లబ్బు తరపున శాశ్వత ప్రాజెక్టుగా ప్రతి నెల దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకులు సమకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి, కోశాధికారి శ్రీవాణి, క్లబ్ సభ్యులు సునీత, ఉష శైలజ, అడబాల రత్న ప్రసాద్, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను
## సత్వరమే పరిష్కరించాలి

**:జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు డిసెంబర్ 11 సీమకిరణం :** జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వ హించిన "జగనన్నకు చెబుదాం– స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ విన తులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ జగనన్నకు చెబుదాం – స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరి ష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం తో పాటు స్పష్టంగా ఎండార్స్మెంట్ అందచేయాలని సూచించారు..





నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జే సీ తో పాటు డి ఆ ర్వో మధు సూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అర్జీలను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### కనీసవేతనం 26వేలు చెల్లించాలని
## ఆశాల 36 గంటల నిరసన

**కాకినాడ సీటీ డిసెంబర్ 11సీమకిరణం :** కాకినాడ, వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయం ఆశా కార్యకర్తల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద 36గంటల నిరసన డిసెంబర్ 14 ,15 తేదీలలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



కార్యాలయం వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేసిన ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 చెల్లించాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవులు ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని, ఆన్లైన్ వర్క్ పేరుతో వేధింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని ఆశ వర్కర్లకు అమలు చేయాలని, విధి నిర్వహణలో చనిపోయిన ఆశవర్కర్ల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్ల న్యాయమైన పోరాటానికి కాకినాడ జిల్లా ప్రజలు సహకరించి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు భారతి, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణి, పచ్చిపాల గమ్య, దండుప్రోలు జ్యోతి, తలుపులమ్మ దేవి, భవాని, కుమారి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## బండి వేణు తల్లిగారి దశదిన కార్యక్రమానికి హజరైన పొదెం వీరయ్య

**చర్ల డిసెంబర్11 సీమకిరణం:** కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణు తల్లి గారైన బండి లక్ష్మి గారి దశదిన కార్యక్రమానికి డీసీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య హాజరై నివాళులు అర్పించారు. బండి చినరాము మరియు కు టుంబ సభ్యులు ఓదార్చారు. కు టుంబానికి పార్టీ అండగా ఉం టుందని తెలిపారు. ఈ దశ దిన



కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ , డిసిఎంఎస్ డైరెక్టర్ రవికుమార్ ,జడ్పిటిసి ఇర్ప శాంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు చీమకుర్తి వీరభద్రం, ఆవుల పుల్లారావు, ఎర్రంకి బాబ్జి , గాలి గోపి, తడికల లాలయ్య ఎంపీటీసీ పద్మజ,ఇందల బుచ్చిబాబు ,లింగాపురం సర్పంచ్ రాధ ఎలకం నరేంద్ర,తాండవ రాయుడు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజు, తోటమళ్ళ వరప్రసాద్, సుందరి సురేష్, %ఎష్ట%.సుధాకర్,బాబీ, ఎలగొండ రాకేష్, యాలం రమేష్, ఇర్పశ్రీను,పుగాకు సత్తిబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నామమాత్రపు స్పందన కార్యక్రమం

**ప్రజా స్పందనకు, అధికారుల ఆదరణ కరువు...ప్రజల సమస్యలను అధికారుల ఏకరువు**

**హొళగుంద డిసెంబర్ 11సీమకిరణం:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సోమవారం స్పందన కార్యక్రమం మరియు జగనన్నకు చెబుదాం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మండలంలోని పలువురు అధికారులు నేరుగారుస్తున్నారని ప లువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు నిదర్శ నం సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో చేపట్టి న స్పందన కార్యక్రమానికి తహసిల్దారు హుస్సేన్ సాబ్ ఐసి డిఎస్ సూపర్వైజర్ షీభారాణి విద్యాశాఖ అధికారి జగన్నాథం మాత్రమే హాజరై మరి కొంతమంది అధికారులు మాత్రం రిజిస్టర్లో సంతకాలు పెట్టి కార్యక్రమానికి డుమ్మా కొట్టడమే నిదర్శనంగా అధికారులు భావిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో సమస్యలు చెప్పుకుందామని గ్రామీణ ప్రాంతాల నుండి వస్తే అధికారులు అందుబాటులో లేకపోవడంపై పలువురు ఆగ్ర



హం వ్యక్తం చేశారు. స్పందన కార్యక్రమానికి రాని అధికారు లు ప్రజా సమస్యల పట్ల ఎంత శాతం చిత్తశుద్ధితో పనిచేస్తు న్నారో వారి హాజరు శాతాన్ని చూస్తేనే ఇట్టే తెలుస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దారు హుస్సేన్ సాబ్‌ను వివరణ కోరగా స్పందన రిజిస్టర్లో పలువురు అధికారులు సంతకాలు చేశారని అయితే ఇతర పనుల వల్ల తిరిగే వారి వారి కార్యాలయకు వెళ్లారని అలా ఏదైనా సమస్య వస్తే వారికి తెలియపరుస్తామని సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం మొదటి రోజున నిర్వహించబడే కార్యక్రమానికి అధికారుల డుమ్మా కొడుతుండటంతో ప్రజలు చేసేదేమీ లేక విసుగు చెంది విసిగి వేసారి పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే స్పందన కార్యక్రమానికి డుమ్మా కొట్టకుండా హాజరుకావాలని పలువురు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సి.సి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే


**కదిరి డిసెంబర్ 11 సీమకిరణం :** కదిరి రూరల్ మండలంతుమ్మల ఆర్ అండ్ బి రోడ్డు నుండి దీన్నేమీదపల్లి వయా కుమ్మరోల్లపల్లి వరకు రూ. 91.5 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తుమ్మల ఆర్ అండ్ బి రోడ్డు నుండి దీన్నేమీదపల్లి వయా కుమ్మరోల్లపల్లి వరకు రూ. 91.5 లక్షల రూపాయలతో దశాబ్దాల కాలంగా నిర్మాణానికి నోచుకోనటువంటి సిమెంట్ కాంక్రీట్ రోడ్డును నిర్మించుకున్నా మన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 సంవత్సరాలు మన్నిక కలిగిన రోడ్లను నియోజకవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను వేసుకోగలగామన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఉపాధి హామీ పథకం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, ఈ.ఏ.పిల నిధులతో దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గత 30 సంవత్సరాలలో వేయనటువంటి రోడ్లను కదిరి నియోజకవర్గంలో వేసి చూపించామన్నారు. జగనన్న ప్రభుత్వంలో గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందామన్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని చంద్రబాబు నాయుడు మరియు వారి దుష్ట చతుష్టవం జగనన్న పై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, వీటిని ప్రజలు తిప్పి కొట్టాలని సూచించారు.



# అవినీతి ఎం ఈ ఓ ను సస్పెండ్ చేయాలి

USFI, PDSU,PSU


**ఎమ్మిగనూరు డిసెంబర్ 11 సీమకిరణం :** ఎమ్మిగనూరు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు ను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘ నాయకులు PDSU రాష్ట్ర అధ్యక్షులు రాజేష్, USFI జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ PSU జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ లు స్థానిక మండల రెవెన్యూ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు మండల విద్యాశాఖ అధికారి తన విధులను ఏమాత్రం నిర్వర్తించ కుండా ధనార్జన ధ్యేయంగా పనిచేస్తూ ఉన్నారని తక్షణమే ఆయన సస్పెండ్ చేయాలని అన్నారు జగనన్న విద్యా కానుక కు సంబంధించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా సమగ్ర శిక్ష అభియాన్ నుంచి నేరుగా మండల విద్యాశాఖ అధికారి ఖాతాలోకి రెండు విడతల గా నిధులను విడుదల చేసింది ఎమ్మిగనూరు మండలానికి గాను 3,65,252 రూపాయలను నేరుగా మండల విద్యాశాఖ అధికారి ఖాతాలో జమ చేసింది వీటిని మండల స్టాక్ పాయింట్ నుండి జగనన్న విద్య కానుక కిట్లను పాఠశాలకు పంపించడానికి రవాణా ఖర్చులకు విద్యా కానుక కిట్లను ప్యాక్ చేయడానికి ప్రతి విద్యార్థి పై మూడు రూపాయలను ప్రభుత్వం నిధులను విడుదల చేసింది కానీ ఆ నిధులను ప్రధాన ఉపాధ్యాయులకు ఇవ్వకుండా సి ఆర్ పి లకు ఇవ్వవలసిన డబ్బులను కాజేసి ఎం ఈ ఓ అవినీతికి పాల్పడ్డారని అంతేకాక ఉపాధ్యాయులకు వృత్తంతర శిక్షణలో భాగంగా ట్రయల్ నిధులను విడుదల చేసింది వాటిని ఉపాధ్యాయులకు ఇవ్వకుండా ఎం ఈ ఓ అవినీతికి పాల్పడ్డారని దీనిపై జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య కు వినతిపత్రం అంద జేయగా తక్షణమే ఎం ఈ ఓ పై విచారణ కమిటీ వేయాలని %ణజుూ,ూూ% ఆదేశించిన ఇంతవరకు విచారణ కమిటీ వేయకుండా ఆలస్యం చేయడంలో డీఈవో కూడా అంతర్గతంగా అవినీతికి పాల్పడ్డారని తక్షణమే ఆయనపై విచార కమిటీకి ఆదేశించాలని లేనియెడల విద్యార్థి సంఘాలుగా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివేక్ నాయక్ సాధిక్ వినోద్ అనిల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




### కళాశాలలో విద్యార్థినుల మౌలిక సదుపాయాలకు

# ఆర్థిక సాయం అందజేత

**గుంతకల్లు డిసెంబర్ 11 సీమకిరణం :** పట్టణంలోని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ఆవరణములో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే క్యాంటీన్ కు సమీపంలో అమ్మాయిలు కూర్చునేందుకు వీలుగా, సిట్టింగ్ కొరకు బెంచీల ఏర్పాటుకు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఎం.సీ బాలయ్య విరాళంగా కళాశాల కరస్పాండెంట్ కే.సీ హరికుమార్, ప్రిన్సిపాల్ పి.గోపాల్ కు చెక్కును అందజేశారు. ఎం.సీ బాలయ్య విద్యార్థునుల సౌకర్యార్థం ఆర్థిక సహాయం అందించడం స్ఫూర్తిదాయకమని కరస్పాండెంట్ కేసీ హరి కుమార్ ,ప్రిన్సిపాల్ పి .గోపాల్ అన్నారు. మౌలిక వసతులు, సదుపాయాల నిర్వహణకు కళాశాలలో అత్యంత ప్రాధాన్యమిస్తున్నామన్నారు. కళాశాలలో సదుపాయాలు ఎప్పటికీ మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తు అవసరాలే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. వాటి నిర్వహణకు నిర్దిష్ట విధానాలు పాటిస్తూ, అవసరాలు కు అనుగుణంగా తగిన మౌలిక సదుపాయాలు కళాశాలలో కల్పిస్తున్నామని కరస్పాండెంట్ తెలిపారు . విద్యార్థునుల సౌకర్యార్థం బెంచీల ఏర్పాటుకు సహాయం అందజేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం. సీ బాలయ్యను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపి ,రాకేష్ పాల్గొన్నారు.



### విజయవాడలో చెక్కభజన,రంగస్థల కళా కారులకు

# ఘనంగా సన్మాన కార్యక్రమం

**పత్తికొండ డిసెంబర్ 11 సీమకిరణం:** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో ఆదివారం విజయవాడ లో జరిగిన కార్యక్రమంలో చెక్కభజన,రంగస్థల కళాకారులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అథితులుగా తెలుగు వెలుగు సాహిత వ్యవస్థాపక అద్యక్షుడు బ్రహ్మ శ్రీ, పోలో రాజ్ కుమార్,శ్రీ కోదండ రామ చెక్కభజన వ్యవ స్థాపక అధ్యక్షుడు అంబల దిన్నే కుల్లాయ ప్ప,వలబోజు మెహన్ రావు.రంగ శెట్టి రమే ష్ బాబు,బండారి నగేష్ బాబుల ఆద్వర్యం లో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాంప ల్లి గ్రామానికి చెందిన శ్రీ కోదండరామ చెక్క భజన గురువు రాంపల్లి రేగటి రాజు,కర్నూ లు జిల్లా తుగ్గలి మండలం పేండేకల్లు గ్రా మానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకా రుడు పోటోగ్రాఫర్ యం.కాశీంలకు ఘనం గా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మా కళను మెచ్చి ఈ సన్మానం చేసిన తెలుగు వెలుగు సాహితీ వ్యవస్థాపక పెద్దలకు గురు వులకు చెక్కభజన గురువు రేగటి రాజు. పోటోగ్రాఫర్ పేండేకల్లు కాశీం లు పేరు పేరు న దన్యవాదములు తెలియజేసారు.




### గ్రామ సచివాలయంలో ఉద్యోగులపై విరుచుకుపడిన

# బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గొట్లూరు చంద్ర


**ధర్మవరం డిసెంబర్ 11 సీమకిరణం :** ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామంలో గ్రామ సమస్యల పరిష్కారం కోసం సచివాలయానికి వెళితే అధికారులు లేకపోవడం చాలా బాధాకరం అని బిజెపి ఉపాధ్యక్షుడు గొట్లూరు చంద్ర పేర్కొన్నారు. గొట్లూరు గ్రామంలో పలు సమస్యలు విలయతాండవం చేస్తూ ఉన్నాయి అని అన్నారు. కనీసం 10 రోజులకు ఒకసారి కూడా నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందినీ, సంవత్సరాలకు ఒక సారి కూడా కనీసం బ్లీచింగ్ పౌడర్ గ్రామంలో చల్లకపోవడంతో దోమలు ఎక్కువై గ్రామంలో విష జ్వరాలు వస్తా ఉన్నాయి. కనీసం దోమల మందును కూడా శానిటైజర్ చేయకపోవడం హేమమైన చర్య అని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 78 లక్షలు పెట్టి గ్రామ ప్రధాన రహదారి గుండా గ్రామంలోకి సైడ్ కాలువ డ్రైనేజీలు వేస్తే కనీసం ముచ్చటగా మూడు నెలలు కూడా కాకుండా శిథిలావస్థకు రావడం వలన కురుబ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం కాలువను కనీసం పునరుద్ధరించకపోవడం గ్రామంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వచ్చిన ఇళ్లకు సరైన సమయానికి డబ్బులు శాంక్షన్ చేయకపోవడం గ్రామంలో కనీసం గ్రామసభ జరపకపోవడం రాత్రిళ్ళు పూట వెలుగు నిచ్చే స్ట్రీట్ లైట్స్ సమయంతో పని లేకుండా 24 గంటలు వెలగడం పంచాయతీ నిధులకు నష్టం కలిగించడం కనీసం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం నాడు నేడు క్రింద పాఠశాలను పునరుద్ధరించిన కనీసం మరుగుదొడ్లకు స్కూల్ సమయంలో తాళాలు తెరచకపోవడం వలన బాలికలు ఆరు బయటకు మలవిసర్జనకు వెళ్లడం పిల్లలకు చెట్లకిందే ఆహారాన్ని వండి పెట్టడం వలన క్రిమి కీటకాలు ఆహారంలోకి పడి అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని తెలిసినా స్థానిక నాయకులు అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తుండడం ఎవరైనా ప్రశ్నిస్తే సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని బెదిరింపులకు గురి చేయడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఈ విధంగా ఉండడం వలన ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది కనుక సమస్యలు తీర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గోట్లూరు చంద్ర, గ్రామ యువకులు పాల్గొనడం జరిగింది.



### నూతన క్రిస్మస్ భక్తి గీతాల సీడీ...

# ఆవిష్కరణ : మంత్రి గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు డిసెంబర్ 11 సీమకిరణం :** ప్రముఖ టీవీ సువార్త గాయకులు బ్రదర్ పాడేటి థామస్ స్వరపరచి ఆలపించిన నూతన క్రిస్మస్ భక్తి గీతాన్ని సోమవారం ఉదయం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించరు. యూట్యూబ్ మరియు అన్ని టీవీ ఛానెల్స్ ద్వారా రిలీజ్ చేయడం పై స్విఫ్ట్ టీమ్ సభ్యులు విశ్రాంత ప్రిన్సిపాల్ పోతిపోగు కృపారావు,క్రైస్తవ నాయకులు, డాక్టర్. కండే. అబ్రాహాము డౌని,నెల్లూరు జిల్లా క్రిస్టియన్ మైనారిటీ డైరెక్టర్ లక్కు స్వరాజ్, డాక్టర్. శివ ప్రసాద్ రెడ్డి, నూతన గీతం, సంగీత దర్శకులు యన్. ఆర్. చైతన్య బిళ్ళ డేవిడ్, బట్టేపాటి గిద్యోను, కొప్పోలు చంద్ర మరియు పాస్టర్లు నాయకులు పాల్గొన్నారు మంత్రికి వివరించారు అలాగే పాటలను వినిపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాడేటి థామస్ రాబోయే రోజులలో అనేక భక్తి గీతాలు పాడాలని అభినందించరు. అలాగే క్రిస్మస్ అంటే ఎంతో పవిత్రమైన మాసం అని క్రైస్తవ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా ప్రార్థనలు చేస్తారని తెలిపారు. క్రైస్తవులకు ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని వారికి అండగా నిలబడతానని మంత్రి తెలిపారు.



### రక్తదానం ఎందరికో జీవితాలను ఇస్తుంది...

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

**గుంతకల్లు డిసెంబర్ 11 సీమకిరణం :** పట్టణంలోని గవర్నమెంట్ బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛతంగా రెండోసారి రక్తదానం చేసిన బి పాజిటివ్ రిలయన్స్ ఎంప్లాయ్ శేఖర్ కి డాక్టర్ మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ చేతుల మీదగా సర్టిఫికెట్ అందుకున్నారు. అలాగే శేఖర్ కి లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గుంతకల్లు పట్టణంలోనే ఉన్న పద్మావతి హాస్పిటల్ నందు కరిష్మా అనే డెలివరీ పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం ప్రితి హాస్పిటల్ నందు రామంజమ్మ అనే పేషెంట్ కు ఏ పాజిటివ్ రెండు యూనిట్లు రక్తం అవసరం కాగా లెజెండ్ అధ్యక్షుడు రంజాన్ ని మోర్ ఆపోజిట్ టీ స్టాల్ తౌసిఫ్ ని సంప్రదించగా రక్త దాతలు ఏ పాజిటివ్ అరుణ్ కుమార్ మరియు ఏ పాజిటివ్ సాదిక్ మరియు ఏ పాజిటివ్ శ్రీకాంత్ రక్తదాతలకి సమాచారం ఇవ్వగా ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే గోపి బ్లడ్ బ్యాంక్ కు వచ్చి రక్తదానం చేశారు. సకాలంలో స్పందించిన లెజెండ్ బ్లడ్ రక్తదాతలకు మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి అధ్యక్షుడు లెజెండ్ రంజాన్ లెజెండ్ ఖాజావలి




## కొవ్వాడ కాలువ సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలి

**కొవ్వూరు డిసెంబర్ 11సీమకిరణం :** కొవ్వూరు ,గోపాలపురం,నిడదవోలు నియోజకవర్గాల రైతులు కొవ్వాడ కాలువ సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కాలువలో వరద నీటి ప్రవాహం లేకపోవడంతో చేతికి అందిన పంటలను రైతులు కోల్పోతున్నారు.కొవ్వాడ కాలువలో పూడికలు గుర్రపుడెక్క చిన్న చిన్న తూరలతో నిర్మించిన కల్వర్టుల వలన వరద నీటి ప్రవాహంకి ఆటంకం కలుగుతుంది. మిచౌంగ్ తుఫాను కారణంగా అకస్మాత్తుగా వచ్చిన వరద నీరు కొవ్వాడ కాలువ చుట్టుప్రక్కల ఉన్న పంటలను ముంచేసింది. వేల ఎకరాలలో పండిన పంటలు వరద నీటిలో కలిసిపోవడంతో నష్టాలతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి కొవ్వాడ కాలువను ఆధునీకరించి, అవసరమైన చోట్ల కల్వర్టు తొలగించి వంతెనలు నిర్మించాలని.. సమస్యను పరిష్కారించి రైతులను ఆదుకోవాలని కొవ్వూరు RDO కార్యాలయంలో వినతి పత్రం అందజేశాను.అని పిక్కి నాగేంద్ర బిజెపి తూర్పుగోదావరి జిల్లా మరియు కిషన్ మోర్చా అధ్యక్షులు తెలిపారు.



## జాతీయస్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించిన నాని

**పార్వతీపురం డిసెంబర్ 11సీమకిరణం:** పార్వతీపురం మండలం పెదమరికి గ్రామం ఎం.పీ.యు.పి పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువుతున్న హిమరక నాని ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపించి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలకు అర్హత సాధించినట్లు శిక్షకులు ఎస్.నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన నాని ను పార్వతీపురం మన్యం జిల్లా డీ.ఈవో ఎన్ ప్రేమ్ కుమార్, డి.ఎస్.డి.ఓ వెంకటేశ్వరరావు మరియు ఎస్.జి. ఎఫ్. జిల్లా సెక్రెటరీ డిటి గాంధీ అభినందించి శాలువ కప్పి సన్మానించారు.



### శివదీక్ష పూర్తి చేసుకున్న

# కొత్త సత్రం వాసులు

**ఇరుముడి చెల్లించేందుకు శ్రీశైలం కు శివ భక్తులు**

**పూజలో కార్యక్రమంలో పాల్గొన్న అళహరి సుధాకర్**

**కావలి డిసెంబర్ 11 సీమకిరణం** కావలి రూరల్ మండలము కొత్యసత్రం లో జనసేన నాయకుడు బాలు తదితర స్వాముల సోమవారం శివదీక్ష పూర్తి చేసుకొని శ్రీశైలం లో ఇరుముడి సమర్పించు కోవడానికి వెళుతున్న స్వాములకు పూలు వేసి పండ్లు ఇచ్చి గురు స్వాముల వారి ఆశీర్వాదము నాయకులతో కలిసి తీసుకున్న జనసేన నాయకులు కావలి జనసేన నియోజకవర్గ ఇంచార్జి అళహరి సుధాకర్. ఈ కార్యక్రమం అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి అలహరి సుధాకర్ మాట్లాడుతూ 41రోజులు పాటు దీక్ష పూనుకొని దిగ్విజయంగా దీక్షకు పూర్తి చేసుకుని శ్రీశైలంలో ఇరుముడి సమర్పించేందుకు బయలుదేరుతున్న స్వాములకు ఆయన శుభాకాంక్షలు తో పాటు క్షేమంగా వెళ్లి రావాలని ఆశీర్వదించారు. ఆ పరమేశ్వరుడు వీరికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని , ఇరుముడి సమర్పించిన అనంతరం క్షేమంగా వారి వారి కుటుంబాలకు చేరుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు .. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు రూరల్ ఇంఛార్జి గుడిపల్లి వెంకయ్య, రూరల్ వైస్ ప్రెసిడెంట్ వాయల వెంకయ్య, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అద్యక్షుడు ఆలా శ్రీనాథ్, కో ఆర్డినేటర్ సుధీర్, గుంటుపల్లి కృష్ణయ్య, నాయకుడు శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



### నాదెండ్ల మనోహర్ నరేష్ తీవ్రంగా ఖండించిన

# చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం డిసెంబర్ 11 సీమకిరణం :** ధర్మవరం పట్టణం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం మాట్లాడుతూ.. జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను అక్రమంగా అరెస్టు చేయడంనీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాదెండ్ల మనోహర్ ప్రజల కోసం విశాఖ టైకూన్ జంక్షన్ తెరవాలని కోరితే అరెస్ట్ చేయడం హేయమైన చర్యని పేర్కొన్నారు. ఇలాంటి ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు భయపడరని అన్నారు. అలాగే ధర్మవరంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నా మీద పెట్టిన అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్ననని నా మీద నా భార్య మీద నా కుటుంబం మీద ఏన్ని అక్రమ కేసులు పెట్టిన దీటుగా ఎదుర్కొంటాం అని అన్నారు. భయపడే ప్రసక్తే లేదు అని ధర్మవరం ప్రజలు అండగా ఉన్నారని 2024 లో జనసేన, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కేసులపై న్యాయ విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కచ్చితంగా 2024లో జనసేన తెలుగుదేశం పార్టీలు అధికారంలోకి వచ్చి ప్రజలకు న్యాయం చేకూరుస్తానని అన్నారు. వైసిపి ప్రభుత్వం పై ప్రజలు విసుకు చెందారని, ప్రజలందరూ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు.



# నంది నాటకోత్సవాల న్యాయనిర్ణేతల జ్యూరీ సభ్యునిగా నవజ్యోతి మల్లెన్న

**కావలి డిసెంబర్ 11 సీమకిరణం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నంది నాటకోత్సవాల జ్యూరీ సభ్యునిగా కావలి పట్టణానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, నాటకపరిషత్ నిర్వాహకులు ఏవి మల్లేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. డిసెంబర్ 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు గుంటూరు నగరంలోని విజ్ఞాన్ కళా మందిర్ లో నంది నాటక పోటీలు జరుగనున్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా నవజ్యోతి మల్లెన్నగా ప్రసిద్ధుడైన మల్లేశ్వరరావు జిల్లాలోని నలుమూలలా నాటకాల దర్శకునిగా అనేక మంది నటులను తయారుచేసారు. వాటిలో పలువురు సినిమా మరియు బుల్లితెర పరిశ్రమలలో నిలద్రొక్కుకున్నారు. వారు స్వయంగా రచించి, దర్శకత్వం వహించిన నాటికలు బంగారు నంది బహుమతులతో పాటు వివిధ ప్రతిష్టాత్మక అవార్డులు పొందాయి. వారు రచించిన నాటకాలపై పరిశోధన చేసిన వారిలో ఇద్దరు డాక్టరేట్లు పొందారు. సోమవారం విజయవాడలో ప్రముఖ నటులు, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన జ్యూరీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు పాల్గొన్న మల్లేశ్వర రావు జ్యూరీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు మన్నెమేల గోవిందరెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత తహసీల్దార్ సూరిశెట్టి హరనాథ్, రెడ్ క్రాస్ భాద్యులు రవిప్రకాష్, ప్రసంన్నాం జనేయులు, నవజ్యోతి సభ్యులు విజయభాస్కర్, నచికేత్ తదితరులు మల్లేశ్వరరావు కు అభినందనలు తెలిపారు.



సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL / 2018/76380
మంగళవారం 12 డిసెంబర్, 2023

# గిరిజనులు పట్ల ఉదారత

### రగ్గులు,స్టీల్ గ్లాసుల పంపిణీ చేసిన పోలీస్ కృష్ణమూర్తి

### అభినందించిన గ్రామ ప్రజలు, జిల్లా వాసులు

**పార్వతీపురం డిసెంబర్ 11సీమకిరణం :** పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్లో వృదమిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న కె. కృష్ణ మూర్తి ( హెచ్. సి.1273) అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కొమరాడ మండలం, పాలెం పంచాయితి, రావికోన గిరిజన గ్రామంలో 40 మంది వృద్దులకు, మహిళలకు దుప్పట్లు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేసి ఎప్పటిలాగే తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలుపువ్వల పత్తి, బిడ్డిక, వెంకట్రావు, పల్లా. సురేష్, కిల్లక. లక్ష్మి , తోయకి తింపలి మాట్లాడుతూ.. పోలీస్ కృష్ణమూర్తి ప్రతి నెలా తన జీతంలో కొంతబాగాన్ని పార్వతీపురం డివిజన్ పరిధిలో ఉన్నటువంటి పేదలకు, వృద్దులకు కేటాయించి వారిని అదుకోవడమే కాకుండా ఆపద సమయాలలో, విపత్కర పరిస్థితులలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకోవడంలో హెడ్ .కానిస్టేబుల్ కృష్ణమూర్తిముందుండి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన సేవలు నిస్వార్థమైనవని కొనియాడారు.




# తుఫాన్ తో నష్టపోయిన రైతులని ఆదుకోవాలి

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి,కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### న్యూడెమోక్రసీ ఏ ఐ కె ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం

**భద్రాచలం డిసెంబర్ 11సీమకిరణం :** మీ సాంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులని ఆదుకోవాలని కవులు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే చెల్లి కొనుగోలు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల తహ సిల్దార్ తిరుమల చారికి వినతి పత్రం సమర్పించడం జరిగిం ది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,అఖిలభారత రైతు కూలీ సంఘం (AIKMS) జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు లు మాట్లాడుతూ గత వారం రోజులు కిందట కురిసిన మీ చౌంగ్ తుఫాన్ వలన రైతుల తీవ్రస్థాయిలో నష్టపోయారని వారు అన్నారు. రాత్రింబవళు కష్టపడి రక్తం మొత్తం ధారపోసి అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటను సాగుచేసుకుంటే పంట ఒక్కసారిగా నేలమట్టం కావడంతో రైతులు దిగ్భ్రాంతికి గురైపోయారు. వరి మొత్తం తడిసిపోయి మొలకలు వచ్చిందని మిర్చి మొత్తం నేలమట్టం అయిందని పత్తి తడిసి పనికిరాకుండా అయిపోయిందని వారన్నారు. అప్పులు చేసి,ఆలీ పుస్తెలు తాకట్టులు పెట్టి పెట్టుబడి పెట్టుకుంటే పంట తీవ్రస్థాయిలో నష్టపోయిందని అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని వారు వాపోయారు. తుఫాను దెబ్బకు నష్టపోయిన పంటలను అధికారులు కనీసం సర్వే చేసే పరిస్థితిలో లేరని,పట్టాలుంటనే చేస్తామని కొంతమంది సర్వే చేయడం లేదని,ఎకరం పైగా ఉంటే సర్వే చేస్తామని మరికొంతమంది చెప్పడంతో రైతులు ఆందోళన స్థితిలో ఉన్నారు. అలాగే బతుకుదామని కౌలుకు తీసుకున్న రైతులకు కన్నీరే మిగిలిపోయిందని వారు అన్నారు కౌలు రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని వారి సందర్భంగా తెలియజేశారు. వరి,మొక్కజొన్న,పత్తికి ఎకరంకు 30 వేల రూపాయలు, మిరప కూరగాయలకు,వేరుశనగకు ఎకరముకు 50వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. తాహశిల్దర్ గారు మాట్లాడుతూ కచ్చితంగా అన్ని పంటలను భూములను సర్వే చేపిస్తామని నష్టపరిహారం వచ్చే విధంగా పై అధికారులకు తెలియజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వైస్ రెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం (POW) జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా,నాయకులు ముత్యాల సత్యనారాయణ,సోమ వినోద,తుక్కడ లక్ష్మణ్,వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులుగా

# వంగల దాలి నాయుడు

**పార్వతీపురం డిసెంబర్ 11 సీమకిరణం:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా పార్వతీపురం పట్టణానికి చెందిన వంగల దాలి నాయుడు నియమిం బడ్డారు. విశాఖపట్నం ప్రేమ సమాజంలో ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం లో భాగంగా జాతీయ మానవ హక్కుల కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్, జాతీయ వైస్ ప్రెసిడెంట్ కదిరి రాము ఆధ్వర్యంలో రాష్ట్ర మానవ హక్కుల కమిటీ సెమినార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురానికి చెందిన వంగల దాలి నాయుడును పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ ఉద్దేశం ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. అలాగే భావితరాలకు మానవ హక్కులు, వాటికి భంగం కలిగేటప్పుడు తీసుకోవలసిన చర్యలు తదితరు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఏ విషయంలోనైనా మానవ హక్కులకు భంగం కలిగితే వారి వెంట నిలబడి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వంగల దాలినాయుడు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యమన్నారు. మానవ హక్కుల పై ప్రజలకు, యువత, మహిళలు, విద్యార్థులకు చైతన్యం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు చెందిన జాతీయ మానవ హక్కుల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వై నీడ్ ఎపి జగన్‌అనే అంశం మీద వ్యాసరచన పోటీలు విజయవంతం

**అనంతపురం డిసెంబర్ 11సీమకిరణం :** కె యస్ యన్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన"వై నీడ్ ఎపి జగన్" అనే అంశం మీద వ్యాసరచన పోటీలు విజయవంతం అయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డిగ్రీ కళాశాలల నుంచి దాదాపు మూడు వందలకు పైచిలుకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జె పి యస్ యస్ వ్యవస్థాపకులు కట్టుబడి తానీషా కళాశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య తో కలిసి వ్యాసరచన పోటీలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజినేయులు, షఫీ, సంఘం సభ్యులు దావుద్, ఆకర్ష షషావలి తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంఘం అఖిల భారత కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

**దేవనకొండ డిసెంబర్ 11 సీమకిరణం:** దేశంలో అనేక రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించి విజయాలకు దిక్సూచిగా నిలిచిన అఖిలభారత రైతు సంఘం కౌన్సిల్ సమావేశాలు కర్నూల్ నగరంలో ఈనెల 15,16,17 తేదీలలో జరగబోతున్నాయని ఈ సమావేశంలో జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ రైతు సంఘం మండల కార్యదర్శి సూరి సిఐటియు మండల కార్యదర్శి అశోక్ సీనియర్ నాయకులు నాగేష్ లు కోరారు. ఈ మేరకు దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం నందు రైతు సంఘం అఖిల భారత కౌన్సిల్ సమావేశాల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అదేవిధంగా, కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా దేశంలోని పాలకులు పరిశ్రమలనే కాకుండా వ్యవసాయాన్ని కూడా ఆదానీ, అంబానీ కి అప్పచెప్పాలన్న దుర్మార్గమైన కుట్రల కు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు నిర్వహిస్తున్న ఏ కె ఎస్ భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు నాందిగా కర్నూల్ నగరంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలు వేదిక కాబోతున్నాయి.అని అన్నారు .ఈ నేపథ్యంలో నేడు కనీస మద్దతు ధర రైతాంగానికి సాగునీరు,అందుబాటులో బ్యాంక్ రుణాలు, కార్పొట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా నిత్యం పోరాటాలు చేస్తుంది ఈ నేపథ్యంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలను మండల రైతాంగం జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నాగరాజు రాయుడు రాముడు మహేంద్ర మహేష్ రంగస్వామి కథలు తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్యశ్రీ , మహా లక్ష్మీ పథకాలను...

# ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

### ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్న ఎమ్మెల్యే పాయం

**పినపాక /మణుగూరు డిసెంబర్ 11 సీమకిరణం :** పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలానికి చెందిన వంద పడకల ఆసుపత్రి ఆవరణలో ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని సోమవారం పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య లు ప్రారంభించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమానికి విచ్చేసిన వైద్య సిబ్బంది స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మూడవసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే గతంలో నేను ప్రారంభించిన ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి మహాలక్ష్మి పథకాలను నా చేతితో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యేగా మొదటిసారిగా నాకీ అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తదనంతరం క్యాంపస్ లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించి మహిళలతో సహా ఎమ్మెల్యే బస్సులో కొద్ది దూరం ప్రయాణించారు. కార్యక్రమంలో కెవి రావు, పుచ్చకాయల శంకర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి. సిఐ రమాకాంత్, ఎస్సైలు మణుగూరు పోలీసు సిబ్బంది,ఆర్టిసి డిఎం స్వామి స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వైస్సార్ బీమా తక్షణ సాయం అందజేత

**కావలి డిసెంబర్ 11సీమకిరణం :** కావాలి పట్టణంలోని ఎనిమిదవ వార్డ్ సచివాలయం పరిధిలో అనారోగ్యం తో మరణించిన షేక్ రఫీ వారి అంత్యక్రియలకు ఖర్చులకు గాను పదివేల రూపాయలు మరి యు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు 8 వ వార్డు ఇంచార్జ్ షేక్ షాహుల్ హమీద్ 2000 రూపాయలు కలుపుకొని మొత్తం12 వేల రూపాయలు రఫీ భార్య షాకిరా కు వైఎస్ఆర్ బీమా కింద తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనారోగ్యం కారణాల తో రఫీ మరణించారని అయితే ఆమె భార్యకు వైస్సార్ బీమా కింద లక్ష రూపాయలు నగదు రావాల్సి ఉండగా వారికి ముందస్తుగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో పదివేల రూపాయలు అందించడం జరిగిందని చెప్పారు .అలాగే మరణ ధ్రువీకరణ పత్రం అందిన వెంటనే 90 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు షాహుల్ హమీద్ కమర్ బాబు వెల్ఫేర్ అసిస్టెంట్ ఓబులేష్ వాలంటీర్ షాహినా తదితరులు పాల్గొన్నారు.



### జనసేన పార్టీ నాయకులు పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అరెస్టును తీవ్రంగా ఖండించిన


# నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు సుందర్, చందు

**నంద్యాల డిసెంబర్ 11సీమకిరణం :** జనసేనపార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ విశాఖ పట్టణంలో హోటల్ నుంచీ బయటకు పోనివ్వకుండా పోలీసులు నిర్భందిచడాన్ని, అలాగే అరెస్ట్ చేయడాన్ని నంద్యాల జనసేనపార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నమని జనసేన నాయకులు రాజమడుగు సుందర్, చందు, స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విశాఖపట్టణం ఎంపీ నిర్మిస్తున్న ఒక అపార్ట్మెంట్ కు వాస్తు ప్రకారం రోడ్డు ఉండకూడదని, టైకూన్ జంక్షన్ రోడ్ మూసివేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ వైసీపీ ప్రభుత్వం లో కొత్తగా రోడ్లు వేయలెరని, ఉన్న రోడ్లను మూసివేస్తే ఏలా అనీ, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే వైసీపీ పార్టీనీ బంగాళాఖతంలో కలుపుతారని తెలిపారు. ప్రజాసమస్యలపై ప్రతిపక్ష పార్టీలు పోరాటం చెస్తే పోలీసుల ద్వార అడ్డుకోవాలని చూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట వీధి జనసేన నాయకులు గురు, బాబా ఫక్రుద్దీన్, సంజీవ రాయుడు ,శ్రవణ్, చిన్న సుబ్బు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన సామకోటి


**పుట్టపర్తి డిసెంబర్ 11 సీమకిరణం:** పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం ఆర్డీవో ఆఫీస్ దగ్గర అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షకు అఖిలపక్ష నాయకులతో కలిసి మద్దతు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా ఈ మేరకు సోమవారం నాడు అక్కడున్నటువంటి బాధితుల సమాచారం మేరకు ఆయన మాట్లాడుతూ... 8 లక్షల మంది ఏజెంట్ల మనోవేదన.. ఏడు రాష్ట్రాలను కుదిపేస్తున్న కుంభకోణం.. అధిక వడ్డీకి ఆశపడిన చిరుజీవుల నుంచి డిపాజిట్లు సేకరించి నిండా ముంచేశారని వేల కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశారని ఆ డబ్బుతో ఆస్తులు కొన్నారుల్ని ఆ ఆస్తులను అమ్మి బాధితులను కష్టాల నుంచి గట్టెక్కించాల్సిన ప్రభుత్వ పెద్దలు వాటిని అక్రమంగా దక్కించుకునే ఎత్తులు వేస్తున్నారని అసలు ఆస్తులు ఉన్నాయా.. బ్యాంకుల్లో డబ్బు ఏమైంది? నాలుగేళ్ల నుంచి నిరవధికంగా పోరాడుతున్న అగ్రిగోల్డ్ బాధితుల గోడు వినేదెవరని? పదివేల కోట్ల రూపాయల అగ్రిగోల్డ్ కుంభకోణంలో ఇప్పటివరకు చోటు చేసుకున్న పరిణామాల సమాహారమిదిఅని అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా సంచలనం రేపిన అగ్రిగోల్డ్ వ్యవహారంలో ఏళ్లు గడుస్తున్నా బాధితులకు న్యాయం దక్కడం లేదని దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది చిరుద్యోగులు, రైతులు, సామాన్య ప్రజలు పైసా పైసా కూడబెట్టిన సొమ్మును 1995 నుంచి అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్ చేశారు కనుక అగ్రిగోల్డ్ బాధితులను తక్షణమే వారి డబ్బు వారి వారి ఖాతాలో పడే విధంగా ఈ ప్రభుత్వం చూడాలని లేకపోతే ఈ బాధితులతో పాటు ఎంతటి వరకు అయినా మేము పోరాడడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొగ్గం శ్రీనివాసులు,కొత్తచెరువు మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్,ఆర్ మారుతి,పవన్ కళ్యాణ్,సిపిఐ పార్టీ నాయకులు బ్యాల్ అంజి,జిల్లా అధ్యక్షుడు శబరి ఖాన్,లక్ష్మిరెడ్డి,శీన,గౌస్,నాగేంద్ర తదితరులు అగ్రిగోల్డ్ బాధితులు ప్రజలు పాల్గొన్నారు.




# కార్టూన్ బొమ్మలేస్తున్న... బీటెక్ వినోద్

### ప్రస్తుతం సింగరేణి ఓసి లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న వినోద్

### కొత్త ప్రభుత్వంలోనైనా ఉద్యోగం దొరుకుతుందన్న ఆశ..వినోద్ కు భార్య ఒక కుమారుడు



**పినపాక /మణుగూరు డిసెంబర్ 11 సీమకిరణం :**

పినపాక నియోజకవర్గంలోని పినపాక మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందినఅజ్మీర వినోద్ కుమార్ మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్ ప్రాంతానికి చెందిన ఒక పాఠశాల గోడపై చిన్నారుల కార్టూన్ బొమ్మలు వేస్తూ సూర్య వెలుగు రిపోర్టర్ కు తారసపడ్డారు. పాఠశాల గోడల పై పలు చిత్రాల కార్టూన్ బొమ్మలను తనదైన శైలితో చక్కగా పెయింటింగ్ చేయడం దారిన పోయే వారు తదేకంగా చూస్తూ వినోద్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. మధ్యతరగతి కుటుంబం లో జన్మించిన వినోద్ కుమార్ ఎనిమిదేళ్ల క్రితం ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్న తప్పనిసరిగా పట్టుదలతో బీటెక్ పూర్తి చేశాడు. అయితే బీటెక్ చదువుకున్న వినోద్ కుమార్ ఒకరి దగ్గర ఉద్యోగం చేయడం ఇష్టం లేక, తగిన ఉద్యోగం దొరకేంతవరకు తనకు తెలిసిన పెయింటింగ్ కలతో అక్కడక్కడ ఆర్డర్లు తీసుకొని గోడలపై పాఠశాల భవనాలకు పెయింటింగ్ వేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే చేతికి అందిన కొడుకుని ఇంటివాడిని చేయాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వివాహం చేశారు. వినోద్ కుమార్ కి ప్రస్తుతం ఒక బాబు, భార్య. పెయింటింగ్ తో వచ్చిన సంపాదన కుటుంబ పోషణకు సరిపోకపోవడంతో తప్పని పరిస్థితులలో సింగరేణి సంస్థ కు చెందిన ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. వినోద్ కుమార్ పాఠశాల గోడలపై చిన్నారుల కోసం చక్కటి కార్టూన్ బొమ్మలను వివిధ భంగిమలతో ఆటలాడుతూ కలగలిపి ఉన్న చిత్రాలను రంగురంగులతో చిత్రీకరించడం ప్రతి ఒక్కరిని ఇట్టే ఆకర్షిస్తున్నాడు. కళా నైపుణ్యతను కనపరుస్తున్న వినోద్ కుమార్ కి పాఠశాల రెస్పాండెంట్స్ పలువురు అభినందనలు, ప్రశంసలు తెలియజేస్తున్నారు. బీటెక్ చదివి గోడలపై రంగులతో పెయింటింగ్ వేస్తున్న వినోద్ కు అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నెలకొన్న కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన ఉద్యోగం లభించాలని కోరుకుందాం.

సీమకిరణం
RNI APTEL / 2018/76380
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక



# ఘనంగా మున్నూరు కాపు వనసంరాధన

**అధ్యక్షులుగా పెద్ద మల్ల నరేందర్ఉపాధ్యక్షులుగా బొడ్డు కేశవరావు**

**జై మున్నూరు కాపు జై జై మున్నూరు కాపు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో డిసెంబర్ 11 సీమకిరణం :** కార్తీక మాసం పురస్కరించుకొని ఆదివారం నాడు సుజాతనగర్ మండల కేంద్రంలో ని మున్నూరు కాపు



మండల కమిటీ ఆధ్వర్యంలో వనం మహోత్సవ కార్యక్రమం (వన భోజనాలు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుజాతనగర్ మండలంలోని మున్నూరు కాపులు 1200 మందిపైగా పాల్గొన్నారు. ముందుగా మున్నూరు కాపు మండల నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జమ్మి చెట్టు పూజలు గోమాత పూజలు ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో పోటీలు మిమిక్రీలతో పిల్లలు పెద్దలు సందడి సందడిగా గడిపారు అల్పాహారం మధ్యాహ్నం విందు భోజనం సామూహికంగా చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరం కలిసిమెలిసి రానున్న రోజుల్లో ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని అభివృద్ధిలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండలం మున్నూరు కాపు నూతన కమిటీనిఎన్నుకున్నారు అధ్యక్షులు పెద్దమల నరేందర్ ప్రసాద్, ఉపాధ్యక్షులు బొడ్డు కేశవరారావు, గౌరవ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్లు, సలహాదారులుగా గురుజాల సీతయ్య, కొండపల్లి జనార్ధన్, గరుగుల స్వామి, కార్యదర్శి చింతలపూడి సాయి కుమార్, కోశాధికారి బొడ్డు శేషకేశవ శివప్రసాద్ ( బుజ్జ), జాయింట్ సెక్రెటరీ గడ్డం లక్ష్మణరావు, మామిడాల సాంబశివరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ ఆవులు సత్యం,గౌరవ మాజీ అధ్యక్షులు కోరుబోయిన నాగేశ్వరావు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నాయకులు కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి, హనుమంతరావు, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

### పాత్రికేయులందరూ అసూయ ద్వేషాలు వదిలి కలిసికట్టుగా

# పని చేయాలి.. ఎంవివిఎస్ఎన్ రెడ్డి

**బిక్కవోలు డిసెంబర్11 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మీడియా హౌస్ ఆవరణలో బిక్కవోలు మీడియా వెల్ఫేర్





అసోసియేషన్ వారి వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా కేకు కట్ చేసి మీడియా సోదరులు ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం బిక్కవోలు విలేకరుల కు మీడియా హౌస్ నిర్మాణం ఆలోచన చేసిన ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి కి నిర్మించిన గ్రాసిమ్ యాజమాన్యం వారికి, మీడియా హౌస్ కి స్థలం కేటాయించిన బిక్కవోలు లెజండ్ జంగా వెంకట సుబ్బారెడ్డి కి అసోసియేషన్ తరపున కృతజ్ఞతతీర్మానం చేశారు. యూనియన్ లోని పలు సమస్యలపై చర్చించి అనంతరం కొంతమంది కొత్తవారితో కార్యవర్గాన్ని రూపొందించారు. సుమారు 54 మంది విలేకరులతో ఈ కార్యవర్గం నిర్వహించడం జరిగిందని బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కర్రి రామకృష్ణారెడ్డి తెలిపారు. కలిసికట్టుగా ఉండాలని సమస్య వచ్చినప్పుడు సమస్యపై బలమైన పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అనంతరం అధ్యక్షుడు ఎంవివిఎస్ఎన్ రెడ్డి అలియాస్ సూర్యరెడ్డి మాట్లాడుతూ రాజకీయం జర్నలిజం రెండు రెండు రైలు పట్టాలు లాంటివి అని సమాంతరంగా ఉంటేనే సమాజం అనే రైలు సక్రమంగా ప్రయాణిస్తుందని అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో జర్నలిస్టులు ఒకరిపై ఒకరు అసూయతో విలువలను దిగజారుస్తున్నారని అందరూ కలిసికట్టుగా పనిచేసి యూనియన్ ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేయాలని ఆయన కోరారు అనంతరం సెక్రెటరీ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐడి కార్డులను రెవెన్యూవల్ చేసుకోవాలని పాత్రికేయ సోదరులందరూ కలిసికట్టుగా ఒకే మాటపై ఉంటూ ముందుకు నడవాలని అలా చేసిన రోజునే ఎన్నో విజయాలు సాధించవచ్చని అతి తక్కువ కాలంలోనే మన యూనియన్ అంటే జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా పనిచేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

### ఘనంగా అంతర్జాతీయ

# దివ్యంగుల దినోత్సవం

**ప్లేట్లు పంపిణీ చేసిన వ్యాపారి ప్రసాద్ శెట్టి**

**ప్రభుత్వం అందించిన ట్యాబ్లు పంపిణీ చేసిన అధికారులు**

**గోనెగండ్ల డిసెంబర్ 11 సీమకిరణం :** అంతర్జాతీయ దీవ్యంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వం ఆదేశాలమేరకు మండల కేంద్రమైన గౌనెగండ్ల





దివ్యంగుల భవిత కేంద్రంలో పాఠశాల ఉపాధ్యాయులు అనురాధ, నారాయణమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, వ్యాపారి ప్రసాద్ శెట్టి 30 మంది దివ్యంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమానికి మండల విద్య అధికారులు రామాంజినేయులు, నీలకంఠప్ప, పాల్గొనగా ముఖ్య అతిథిగా గోనెగండ్ల యస్ ఐ తిమ్మారెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యంగులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి ఉన్నా అంగ వైకల్యం అడ్డు కాదని నిరూపించేలా క్రీడల్లో,ఉన్నత ఉద్యోగాల్లో తమ ప్రతిభను చాటుతున్నరని గుర్తుచేశారు, దివ్యంగులు గర్వించేలా జీవించాలంటే తల్లి తండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని అధైర్య పడకుండా ఏ రంగంలో నైతే వారు ప్రతిభ కనపరుస్తున్నరో ఆ రంగాల వైపు అవకాశం కల్పించేలా పెంచినపుడే వారి స్వశక్తి మీద వారు ధైర్యంగా జీవిస్తారని తెలిపారు, ప్రభుత్వం అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని ప్రకటించడం వెనుక వారిని ప్రోత్సహించి,గుర్తించడంతోనే వారి గెలుపుకు బాటలు వేయడం ప్రారంభం కోసమే అని అభిప్రాయ పడ్డారు, అనంతరం ప్రభుత్వం అందించిన ట్యాబ్ లు పంపిణీ చేయగా వ్యాపారి ప్రసాద్ శెట్టి అందించిన 30 ప్లేట్లను పంపిణీ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు, ఈ కార్యక్రమంలో గానిగ బాషా, మాలిక్, పాల్గొన్నారు.

# మరోసారి తన దాతృత్వం చాటుకున్న కౌన్సిలర్ పాలేటి నాగార్జున

**తిరుపతి /నాయుడుపేట డిసెంబర్ 11 సీమకిరణం :** సూళ్లురుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నాయుడుపేట మునిసిపాలిటీ ఆర్మూగం నగర్ సచివాలయ పరిధిలోని 2వ వార్డు ఎన్ ఎస్ ఆర్ కాలనీలో ఆ వార్డు కౌన్సిలర్ పాలేటి నాగార్జున, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి తో కలిసి 25 కేజీల బియ్యం,1కేజీ కందిపప్పు, 1కేజీ వంట నూనె మరియు ఇతర వంట సరుకులు కాలనీలోని వరద బాధితులకు



అందజేసే తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎల్లవేళలా నేనున్నానంటూ భరోసా ఇస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి జగనన్న అని తెలిపారు. సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవయ్య జగనన్నను కలిసి తుఫాను సమయంలో పునరావాస కేంద్రాలకు రాని వారికి కూడా నష్ట పరిహారం ఇప్పించాలని కోరారన్నారు, ఎమ్మెల్యే జగనన్నకు వివరించడం వల్లనే పునరావాస కేంద్రాలకు రాని వారికి కూడా నిత్యావసర సరుకులతో పాటు రూ.2500 రాష్ట్రంలోని వరద బాధితులందరికీ దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో బాబు,డీలర్ శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి

**కడప సిటి డిసెంబర్ 11సీమకిరణం:** రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ కుమార్, చైతల్య ఆధ్వర్యంలో యాచాకు లకి, కుష్ఠ వ్యాధి గ్రాస్తులకి దుప్పట్లు పంపిణి చేశారుఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ మాసం లో సేవకార్యక్రమాలతో పేదలను ఆదుకోవడమే నిజమైన క్రిస్మస్ అనందం.



ప్రతి ఒక్కరు తమ సంతోషం కోసం వృధా ఖర్చులు చేయకుండా పేదలకు సహాయం చేసి అందులో వుండే ఆనందాన్ని ఆత్మ సంతృప్తి చవి చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో రత్న కారుణ్య పాల్గొన్నారు.

### రాతి గుడి రామలింగేశ్వర దేవాలయానికి

# పోటెత్తిన భక్తులు

**గుంతకల్లు డిసెంబర్ 11 సీమకిరణం :** కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో భక్తులతో రద్దీగా మారాయి.ఈ క్రమంలోనే తెల్లవారు జాము నుంచే భక్తులు నదీ స్నానాలు ఆచరిస్తున్నారు. దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్నారు.నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి పూజలు నిర్వహిస్తారు భక్తులు.కసాపురం రోడ్డు లో గల రాతి గుడి శ్రీరామలింగేశ్వర దేవాలయం లో కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడంతో వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చూసుకుంటున్నారు.పూజలు చేసుకున్న అనంతరం భక్తులకు భోజన సదుపాయం కల్పించారు.





### అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా

# మాతృశ్రీ వృద్ధాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు

**అమడగురు డిసెంబర్ 11 సీమకిరణం :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం డిసెంబర్ 10వ తేదీ సందర్భంగా శుభ దినాన్ని పురస్కరించుకొని శ్రీ సత్య సాయి జిల్లా




అమడగురు మండల కేంద్రంలో ఉన్నటువంటి మాతృశ్రీ వృద్ధ ఆశ్రమంలో నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు అల్పాహారం స్వీట్లు పండ్లు అక్కడ ఉన్నటువంటి 25 మంది వృద్ధులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షాకీర్ రెండు జిల్లాల అధికార ప్రతినిధి మారేపల్లి హనుమంతు అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ మానవుల హక్కుల దినోత్సవం సందర్భంగా మాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అల్పాహారం ఇవ్వడం మాకు సంతోషతగ్గ విషయమని వారు అన్నారు. అలాగే గత నాలుగు సంవత్సరాల నుంచి మాతృశ్రీ అనాథ వృద్ధాశ్రమాన్ని విజయవంతంగా నడుపుతున్నటువంటి అరుణ జ్యోతి కి చిరు సత్కారాన్ని మానవ హక్కుల పరిరక్షణ సమితి తరపున చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మరియు అక్కడ ఉండేటువంటి వృద్ధులు ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ పోరానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షుడు సి మహమ్మద్ షాకీర్ రెండు జిల్లాల అధికార ప్రతినిధి మారేపల్లి హనుమంతు విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

### ఉపాధ్యాయులకు అన్ని విధాల

# అండగా ఉంటాం

**వచ్చే ఎన్నికలలో టీడీపీ కి మద్దతు ఇవ్వండని ఉపాధ్యాయులను కోరిన**

**టిడిపి మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు వికె పార్థసారథి**

**పెనుకొండ డిసెంబర్ 11 సీమకిరణం :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి.కె.పార్థసారధి, పత్రికా ప్రకటన విడుదల చేసారు. భారతదేశంలో మొట్టమొదటిగా 2004 సెప్టెంబర్ 1వ తేదిన ఆనాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సిపిఎస్ విధానాన్ని అమలుచేసారు. అనంతరం భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఈ విధానాన్ని అమలుచేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయములో సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ అమలు చేస్తామని, ఉద్యోగులకు,ఉపాధ్యయులకు రావాల్సిన పిఅర్సి, డిఏలు సకాలములో ఇస్తామని హామీ



ఇవ్వడముతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ కుటుంబ సభ్యులు, వాళ్ళు వైసిపికి ఓట్లు వేసి గెలిపించారు. దాదాపు 5 సంవత్సరాలు కావస్తున్నా జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ రద్దు చేయకుండా ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేసారు. నెల జీతాలు ఎప్పుడు వేస్తారో తెలియదు, పెన్షనుదారుల పరిస్థితి మరి ఘోరంగా తయారయ్యింది. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 16% ఫిట్మెంట్ ఇస్తే, జగన్మోహన్ రెడ్డి 23% శాతం ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యధికంగా 43% ఫిట్మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. ఇపుడు జగన్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సిపిఎస్ రద్దు విషయం మీద జగన్మోహన్ రెడ్డికి అవగాహన లేదని, అది అంత సులభం కాదు అని చెప్పారు.నిన్న అనంతపురం జిల్లా, ఉరవకొండ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు మల్లేష్ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడం చాలా బాధాకరం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చేస్తున్న మోసాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకొంటునట్టు, అయన చావుకు కారణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఒక లేఖ ద్వారా తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత చర్య వల్ల ఉద్యోగుల, ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడ్డారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మేల్కోవాలని, వారిని అన్ని విధాల ఆదుకొనే తెలుగుదేశం పార్టీ కి మద్దతు తెలిపాలని కోరారు.

### జనసేన పార్టీ నాయకుల అరెస్టును

# తీవ్రంగా ఖండిస్తున్నాం

**జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్**

**శ్రీ సత్యసాయి/కదిరి డిసెంబర్ 11 సీమకిరణం :** జనసేనపార్టీ పిఏసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ నీ విశాఖ పట్టణంలో హెూటల్ నుంచీ బయటకు పోనివ్వకుండా పోలీసులు నిర్బంధిచడాన్ని, అలాగే అరెస్ట్ చేయడాన్ని కదిరి జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నమని కదిరి జనసేనపార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్, స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. విశాఖపట్టణం ఎంపీ నిర్మిస్తున్న ఒక అపార్ట్మెంట్ కు వాస్తు ప్రకారం రోడ్డు ఉండకూడదని, టైకూన్ జంక్షన్ రోడ్ మూసివేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ వైసీపీ ప్రభుత్వం లో కొత్తగా రోడ్లు వేయలెరని, ఉన్న రోడ్లను మూసివేస్తే ఏలా అనీ, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని తొందరలోనే వైసీపీ పార్టీనీ బంగాళాఖతంలో కలుపుతారని తెలిపారు. ప్రజాసమస్యలపై ప్రతిపక్ష పార్టీలు పోరాటం చెస్తే పోలీసుల ద్వార అడ్డుకోవాలని చూస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు, గాండ్లపెంట మండల కన్వనర్లు రవికుమార్, రవీంద్ర నాయక్, టౌన్ ప్రధానకార్యదర్శి కిన్నెర మహేష్, న్యాయవాది రవీంద్ర,కార్యదర్శి చెక్క రమణ,గంగరాజు, వంశీ, బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# టిడిపి టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తా...

**న్యాయవాది గద్దె చంద్రశేఖర్ రావు**

**కడప ఏడురోడ్లు డిసెంబర్ 11 సీమకిరణం:** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి, లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించి నాకు రైల్వే కోడూరు అసెంబ్లీ టిక్కెట్ ఇస్తే తాను పోటి చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుగు దేశం పార్టి సామాన్య కార్యకర్త, పార్టీ అభిమాని, న్యాయవాదైన గద్దె చంద్ర శేఖర్ రావు థన అభిప్రాయంను వెల్లడించారు. పాత్రకేయులతో మాట్లాడుతూ తాను 1991 వ



సంవత్సరం నుంచి తెలుగు దేశం పార్టి పై, చంద్రబాబు నాయుడు, సుపరిపాలన పై మక్కువ పెంచుకున్నతాను పార్టీ లో సామాన్య కార్యకర్తగా నేటికీ కొనసాగుతున్న ట్లు చెప్పారు. అప్పుటి నుంచి తాను స్వయంగా నే రాష్ట్రంలో ఎక్కడ మహానాడు బహిరంగ సభలు ఏర్పాటు చేసిన అక్కడి వెళ్లేవాడినన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగు దేశం పార్టీ సభలు, సమావేశాలు ఎక్కడ నిర్వహించిన తాను పాల్గొన్నేవాడిని అని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల క్రిందటే తనకు రైల్వే కోడూరు టిక్కెట్ కోసం చంద్రబాబు నాయుడు కు బయోడేటాను ఇచ్చిన నట్లు తెలిపారు. అలాగే 2014 వ సంవత్సరం లో కూడా నారా లోకేశ్ బాబు ను కలిసి టిక్కెట్ ఇవ్వాలనీ, నా అభ్యర్థి తత్వానీ పరిశీలించి మని హైదరాబాద్ లో ని ఎన్టీఆర్ భవన్ లో కలిసి బయోడేటాను ఇచ్చి నట్లు పేర్కొన్నారు. అప్పట్లో పరిశీలనలో కి తెలుగు దేశం పార్టీ సామాన్య కార్యకర్తగా నే ,పార్టీ అభిమానిగా 2024 వ సంవత్సరంలో జరగబోయే సాదారణ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు అవకాశం ఇవ్వాళాని,మరో సారి తన బయోడేటాను ఇవ్వ నున్న ట్లు తెలిపారు తాను గతంలో ఈనాడు, ఆంధ్ర భూమి దినపత్రికల్లో పాత్రికేయుని కూడా పనిచేశానని చెప్పారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380
మంగళవారం 12 డిసెంబర్, 2023


# రాజమహేంద్రవరం అభివృద్ధిలో శరవేగం

## ఎంపీ, కమిషనర్ కు మంత్రి ఆదిమూలపు ప్రశంసలు

## ఆర్ఎంసీ ఎకో మాస పత్రిక విడుదల చేసిన మంత్రి

**రాజమహేంద్రవరం డిసెంబరు 11 సీమకిరణం :** శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతుండటం పట్ల రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ రాజమండ్రి ఎంపీ మార్గాని





భరత్ రామ్, నగర కమిషనర్ కే దినేష్ కుమార్ ను ప్రశంసలతో ముంచెత్తారు. సోమవారం ఆయన అమలాపురంలో ఒక కార్యక్రమానికి వెళ్లేందుకు తిరుమల ఎక్స్ప్రెస్ లో రాజమండ్రి వచ్చారు. నగరంలోని ఒక హొటల్ లో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. ఈ సమయంలో ఎంపీ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్ఎంసీ కమిషనర్ కే దినేష్ కుమార్ కూడా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'ఆర్ఎంసీ ఎకో' మాస పత్రికను మంత్రి ఆదిమూలపు సురేష్ చే ఆవిష్కరింపజేశారు. మాస పత్రికలో కొన్ని పేజీలు చదివిన మంత్రి కమిషనర్ దినేష్ కుమార్ ను, ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీ భరత్ ను అభినందించారు. గతంలో కన్నా రాజమండ్రి నగరం అన్ని రకాలుగా అభివృద్ధి చెందడమే కాకుండా రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. రాజమండ్రి విమానాశ్రయం టెర్మినల్ బిల్డింగ్ విస్తరణ పనులకు ఆదివారం కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య ఎం సింధియా చేతుల మీదుగా శంకుస్థాపన చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ భరత్ మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్రెసిడెంట్ అడపా శ్రీహరి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన ను

# విజయవంతం చేయండి

## జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు డిసెంబర్ 11సీమకిరణం :** ఈనెల 13వ తేదీన కర్నూలు జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్



నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని జా యింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో పర్యటించనున్న కేంద్ర కరువు బృందం పర్యటన ఏర్పా ట్లపై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 13వ తారీఖున జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించే సమయంలో జిల్లాలోని మూడు డివిజన్ లలోని కరువుకు సంబంధించిన సమాచారాన్ని బృందానికి వివరించాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, హార్టికల్చర్ ఆఫీసర్



బృందానికి లైజనింగ్ ఆఫీసర్ గా ఉండి జిల్లాలోని మూడు డివిజన్లు కవర్ అయ్యేలా చూడాలని. డ్వామా కు సంబంధించిన పనులను డ్వామా పిడి చూపించాలని, వాటర్షెడ్ కు సంబంధించిన వర్క్స్ కూడా చూపించాలని, నిర్ణీత సమయంలోనే కరువు బృందాన్ని అనంతపురం నుండి రిసీవ్ చేసుకోవాలన్నారు. సమాచార శాఖ వారు కరువు బృందం పర్యటనకు సంబంధించి వ్యవసాయ శాఖ, డి పి ఎం వారి సహకారంతో కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. S E ఆర్డబ్ల్యూస్, S E ఇరిగేషన్ వారు వాటర్ రిసోర్స్ గురించి తెలియచేయాలని, ఆదోని సబ్ కలెక్టర్ ఆదోని ప్రాంతంలో ఆదోని డివిజన్, పత్తికొండ ఆర్డిఓ, కర్నూల్ ఆర్ డి వో లు వారి వారి ప్రాంతంలోని పర్యటన విజయవంతం అయ్యేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. డిపిఎం వారు అన్ని శాఖల సమన్వయంతో వ్యవహరించి జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ డిపిఎం ను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే మధుసూదన్ రావు, డిపిఎం అనుపమ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సిపిఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సోమశిల జలాలు విడుదలపై రైతుల హర్షం

## ఎమ్మెల్యే మేకపాటికి కృతజ్ఞతలు

**నెల్లూరు, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, డిసెంబర్ 11 సీమకిరణం న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలోని రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే బాధ్యత నాది అని చెప్పిన విధంగా సోమశిల ఉత్తర కాలువ ద్వారా చిన్న సన్న కారు రైతులకు ప్రస్తుతం



100 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కి రైతులు అంతా రుణపడి ఉంటారని నియోజకవర్గంలోని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఏఎస్ పేట మండలంలో నూటికి 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవించే సన్న చిన్న కారు రైతులు ఉన్నందున ఐఏబి సమావేశంలో అభ్యర్ధించిన విధంగానే మెట్ట ప్రాంత రైతాంగానికి సోమశిల జలాలను అందించేందుకు అహర్నిశలు కృషి చేసి సోమవారం సోమశిల ఉత్తర కాలువ ద్వారా తన స్వహస్తాలతో నీటిని విడుదల చేసిన ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కృషి అభినందనీయమని ఏ ఎస్ పేట మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయం తప్ప మరే ఇతర వృత్తి తెలియని రైతులు ఎక్కువ ఉన్న ఈ ప్రాంతం నందు వారి వ్యవసాయానికి కావలసిన నీరు అందడం లేదని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఎంతో చిత్తశుద్ధితో తన నియోజకవర్గంలోని రైతులకు చివరి ఆయకట్టు వరకు ఒక్క ఎకరా కూడా నీరు అందక పంట నష్టం జరగకూడదనే ఉద్దేశంతో అధికారులను సమన్వయం చేసి రాబోవు రోజుల్లో కూడా ప్రతి నీటి బొట్టు కూడా ప్రాధాన్యమేనని, నియోజకవర్గంలో ఏ రైతు పంట నష్టపడి బాధపడకూడదు అని, అధికారులంతా నియోజకవర్గంలోని అన్ని చెరువులను పరిశీలించాలని అవసరమైనచో తాను కూడా చెరువులను పరిశీలిస్తానని అధికారులను ఆదేశించిన మన ప్రియతమ నాయకులు మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవ రైతులపై అభినందనీయమని ఈ సందర్భంగా రాజవోలు మాజీ సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి తెలిపారు.

# గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకే ఆడుదాం ఆంధ్ర

## మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి

**కోసిగి, డిసెంబర్ 11, (సీమకిరణం న్యూస్) :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహద పడుతుందని మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండల పరిషత్ కార్యాలయం ఆవరణ యందు యంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ కార్యక్రమంకు మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 15వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జరుగనున్న ఆడుదాం ఆంధ్రలో పాల్గొనేందుకు పేర్లు నమోదుకు ఈనెల 13వ తేది వరకు అవకాశం ఉందని, క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబ్బడి, బాడ్మింటన్ వంటి ఆటలు ఉంటాయని, ఈనెల 15 నుండి 19వరకు 6రోజుల పాటు సచివాలయం



స్థాయిలో, ఈనెల 21నుండి జనవరి 10వరకు 26రోజుల పాటు మండల స్థాయిలో ఆటలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. పురుషులు, మహిళలు పాల్గొనే ఆటలను ఎంపిక చేసుకున్నవారు ఆయా సచివాలయ అధికారులను సంప్రదించాలని, గ్రామీణ క్రీడాకారులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆనంతరం నాయకుల చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర కిట్లను పంపిణీ చేశారు. ఈకార్య క్రమంలో యంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, మహంతేష్ స్వామి, షౌఖత్ అలీ, మాణిక్యరాజు, బుళ్ళి నరసింహులు, హొళగుంద కోసిగయ్య, బసిరెడ్డి, ముకుంద కృష్ణమూర్తి, దొడ్డి నర్సన్న, నరసింహులు గౌడ్, కాంట్రాక్టు నాగరాజు, సోఫీ, అగసనూరు ఉలిగయ్య, ముగలదొడ్డి సోమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ

## : బండి జయరాజు

**నందికొట్కూర్ , డిసెంబర్ 11, (సీమకిరణం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని తెలుగుదేశం పార్టీ నాయకులు బండి జయరాజు ఈ సందర్భంగా



తెలిపారు. పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలో మరియు నందికొట్కూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పగిడ్యాల మండలంలోని, ప్రాతకోట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ఎస్సి సెల్ ఆర్గనై సింగ్ సెక్రటరీ జయ సూర్య, నియోజకవర్గ టిడిపి నాయకులు



జయ రాజు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి పిఏ. మద్దిలేటి, తదితర నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారంటీ మినీ మేనిఫెస్టో కరపత్రాలు ఇచ్చి, అవగాహన కల్పించడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో ముందు ఉండాలంటే అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. నందికొట్కూరు పట్టణంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మా%శీ%ద్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూర్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంఛార్జి ముర్తుజావలి ఆధ్వర్యంలో బాబుశ్యూరిటి భవిష్యత్తుకు గారంటీ కార్యక్రమం వార్డ్ 05 లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పరిశీలకులు దేవెర్ల.మురళి హాజరై ప్రజలకు తెలుగు దేశం పార్టీ మిని మానిఫెస్టో గురించి తెలియపరుస్తూ 2024 ఎలక్షన్స్ లో మనమందరము తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షకీల్ అహ్మద్ , జాకీర్ హుస్సేన్ , జమీల్, సత్తార్ మియ్య, వడ్డే శ్రీను, సమద్, మహబూబ్ బాషా, సలీం, సమీ, షేక్ షా తెలుగు దేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి, మిర్చి ,పత్తి పంటలను

# పరిశీలించిన పోదెం వీరయ్య

**చర్ల :** మండలంలోడీసీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం పర్యటించి తుఫాన్ వలన నష్టపోయిన మిర్చి, ప్రత్తి, వరి చేలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. రైతులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం ఆదుకుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ , డిసిఎంఎస్ డైరెక్టర్ రవికుమార్ ,జడ్పిటిసి ఇర్ప శాంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు చీమకుర్తి వీరభద్రం, ఆవుల పుల్లారావు, ఎర్రంకి బాబ్జి , గాలి గోపి, తడికల లాలయ్య ఎంపీటీసీ పద్మజ,ఇందల బుచ్చిబాబు ,లింగాపురం సర్పంచ్ రాధ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజు, తోటమళ్ళ వరప్రసాద్, సుందరి సురేష్,బాబీ, ఎలగొండ రాకేష్, యాలం రమేష్, ఇర్పశ్రీను,పుగాకు సత్తిబాబు మరియు రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై కలెక్టర్ కు పిర్యాదు

**నంద్యాల డిసెంబర్ 11సీమకిరణం :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప,గడప ప్రభుత్వ కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించని అధికారులపై కలెక్టరుకు పిర్యాదు చేస్తున్నట్లు స్వతంత్ర కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ పేర్కొన్నారు. కౌన్సిలర్స్ అందరూ ఈ రోజు కేరళా కు వెళుతున్న వినోద యాత్రను బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాగిస్తున్న గడప,గడప కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం అన్నారు. 12 వార్డులో గడప,గడప ప్రభుత్వ కార్యక్రమం కు పిలువకపోవడం,సమాచారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన నన్ను పిలువకపోడం ప్రజలను అవమానించినట్లే అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు జగనన్న సురక్ష,ఆరోగ్య సమస్యలకు సంభందించిన కార్యక్రమాలకు ఫోన్ చేసి పిలవడంతో నా బాధ్యతగా అన్ని కార్యక్రమాలు విజయవంతం చేశానని అన్నారు. ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమాల్లో పాల్గొనడం నా బాధ్యత అధికారులు పిలువాకపోవడం బాధాకరం అన్నారు. అధికారులు పిలువకపోవడానికి ప్రధాన కారణం నా వార్డులో సమస్యలు ఎక్కువ వుండడం అన్నారు. వార్డులో కోట్లు విలువచేసే భవనాలు కట్టుకోవడానికి అనుమతులు ఇస్తారు కానీ,రోడ్లు వేయరు,కాల్వలు నిర్మించరు అన్నారు. కౌన్సిల్ లో నాంకే వాస్తి గా అభివృద్ధికి టెండర్లు ఒకే చేసినా పనులు జరగవని ఆరోపించారు. లక్షల ఆదాయం వచ్చే టౌన్ హాల్ నిరాదరణకు గురవుతుంది అని కౌన్సిల్ లో పలు మార్లు ప్రస్తావించినా ఫలితం లేదన్నారు. టౌన్ హాల్ అభివృద్ధి చేస్తే నాలుగు రెట్లు ఆదాయం వస్తుందని చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కారానికి జవాబు చెప్పవలసి వస్తుందని గడప,గడప కార్యక్రమానికి పిలువకపోవడంతో అధికారులపై కలెక్టర్ పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రోటోకాల్ పాటించని అధికారుల తీరుకు నిరసనగా కౌన్సిలర్స్ అందరూ సాలిడ్ వేస్ట్,అభివృద్ధి పై అవగాహన కోసం కేరళా కు వెళ్ళే విజ్ఞాన యాత్ర బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. కళ్లముందే కనిపిస్తున్న సమస్యలు పరిష్కరించలేకపోతున్న అధికారులు ఎక్కడో అభివృద్ధి నీ చూసి అభివృద్ధి చేస్తారు అనడం నవ్విపోదురు అన్నారు. విజ్ఞాన యాత్రకు ప్రభుత్వ అనుమతులు లేకుండా వెళ్ళడం విశేషం. పట్టణం లో ఎన్నో సమస్యలు వున్నా పరిష్కరించకుండా ప్రజల ధనం దాదాపు 35 లక్షలు ఖర్చు చేయడం అవసరమా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కడియం గ్రామంలో కిడ్నీ బాధిత చిన్నారికి

# ఆర్థిక సాయం చేసిన చందన

**తూర్పుగోదావరి/కడియం :** కడియం మేకల దిబ్బ ప్రాంతానికి చెందిన మండా దుర్గాప్రసాద్, దేవి దంపతుల కుమార్తె రమ్య శ్రీ 10 సంవత్సరాలు. గత కొంతకాలంగా కిడ్నీలు మరియు యూరిన్ కి



సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ బాధిత చిన్నారి రమ్యశ్రీ సోమవారం 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. రమ్య శ్రీ కుటుంబ సభ్యులకు చందన నాగేశ్వరరావు ధైర్యం చెప్పారు. కిడ్నీ బాధితురాలికి ప్రతి నెల తాను వ్యక్తిగత నిధుల నుండి ఐదువేల రూపాయలు ఇస్తానాని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి. రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు వైఎస్ఆర్సిపి. మండలఅధ్యక్షులు జేగురుపాడు సర్పంచ్. యదలా సతీష్ చంద్ర స్టాలిన్. మండలవ్యవసాయసలహా కమిటీ చైర్మన్. ఈలి. గోపాలం. దుళ్ల ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్. శాఖా పట్టాభి గుత్తుల వాసు. చిరుకూరి రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

## ప్లేట్లు పంపిణీ చేసిన వ్యాపారి ప్రసాద్ శెట్టి... ప్రభుత్వం అందించిన ట్యాబ్లు పంపిణీ చేసిన అధికారులు







**గొనెగండ్ల, డిసెంబర్ 11, (సీమకిరణం న్యూస్) :** అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వం ఆదేశాలమేరకు మండల కేంద్రమైన గొనెగండ్ల దివ్యంగుల భవిత కేంద్రంలో పాఠశాల ఉపాద్యాయులు అనురాధ, నారాయణమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వ్యాపారి ప్రసాద్ శెట్టి 30 మంది దివ్యంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్య అధికారులు రామాంజినేయులు, నీలకంఠప్ప, పాల్గొనగా ముఖ్య అతిథిగా గోనెగండ్ల యస్ ఐ తిమ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యంగులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి ఉన్నా అంగ వైకల్యం అడ్డు కాదని నిరూపించేలా క్రీడల్లో,ఉన్నత ఉద్యోగాల్లో తమ ప్రతిభను చాటుతున్నరని గుర్తుచేశారు. దివ్యంగులు గర్వించేలా జీవించాలంటే తల్లితండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని అధైర్య పడకుండా ఏ రంగంలో నైతే





వారు ప్రతిభ కనపరుస్తున్నరో ఆ రంగాల వైపు అవకాశం కల్పించేలా పెంచినపుడే వారి స్వశక్తి మీద వారు ధైర్యంగా జీవిస్తారని తెలిపారు, ప్రభుత్వం అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని ప్రకటించడం వెనుక వారిని ప్రోత్సహించి గుర్తించడంతోనే వారి గెలుపుకు బాటలు వేయడం ప్రారంభం కోసమే అని అభిప్రాయ పడ్డారు, అనంతరం ప్రభుత్వం అందించిన ట్యాబ్ లు పంపిణీ చేయగా వ్యాపారి ప్రసాద్ శెట్టి అందించిన 30 ప్లేట్లను పంపిణీ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గానిగ బాషా, మాలిక్, పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com